RNI NO:TELTEL/ 2023/89546




# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక




## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 214 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 12 డిసెంబర్ 2025 | వెల : 4/-




### తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో
# కాంగ్రెస్ జోరు

- జగిత్యాలలో తల్లిపై కూతురు విజయం
- తొలి విడతలో 3,834 సర్పంచ్ పదవులకు ఎన్నికలు
- 776 మంది కాంగ్రెస్, 312 మంది బీఆర్ఎస్, 63 మంది బీజేపీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు
- కోరుట్ల మండలం తిమ్మయ్యపల్లెలో తల్లి గంగవ్వపై కూతురు సుమలత 91 ఓట్లతో విజయం

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. సాయంత్రానికి వెలువడిన ఫలితాల సరళిని పరిశీలిస్తే, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అధిక సంఖ్యలో విజయం సాధించారు. జగిత్యాల జిల్లా - మిగతా3లో

# ఇంటర్నేషనల్ స్టార్లు రాబోతున్నారు

## మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు రాహుల్, ప్రియాంక గాంధీని ఆహ్వానించా

- హైదరాబాద్‌లో మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్
- కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించిన సీఎం
- రాష్ట్ర ప్రభుత్వానికి మెస్సీ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదన్న రేవంత్ రెడ్డి
- లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న రేవంత్ రెడ్డి, చిత్రంలో ప్రియాంక గాంధీ
- నన్ను కూడా అతిథిగానే పిలిచారు



హైదరాబాద్

హైదరాబాద్‌లో జరగబోయే మెస్సీ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఢిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయలుదేరే ముందు పార్లమెంట్ ఆవరణలో సీఎం మీడియాతో పలు విషయాలపై మాట్లాడారు. ఈ నెల 13న ప్రముఖ ఫుట్‌బాల్ దిగ్గజ క్రీడాకారుడు లియోనల్ మెస్సీ హైదరాబాద్‌కు వస్తున్నారని, ఓ ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. నన్ను కూడా అతిథిగానే పిలిచారు : తనను కూడా ఒక అతిథిగా మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు పిలిచారని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు ఎలాంటి సంబంధం లేదని వెల్లడించారు. ప్రపంచంలోనే ప్రముఖ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్‌కు వస్తున్నందున ప్రభుత్వం నుంచి పూర్తి - మిగతా3లో

# దూకుడు పెంచాలి



- గ్రూపు తగాదాలు వీడి ఐకమత్యంతో పని చేయాలి
- తెలంగాణ బీజేపీ ఎంపీలకు ప్రధాని మోదీ క్లాస్
- తెలంగాణలో పార్టీ ఎందుకు వెనుకబడింది
- 8 మంది ఎంపీలు ఉన్న ప్రధాన ప్రతిపక్షంగా ఎందుకు ఎదగలేకపోతున్నారు?
- ప్రజల్లో పార్టీకి ఆదరణ ఉన్నా నాయకులు పనిచేయకపోవడంపై అసంతృప్తి
- కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండండి

ఢిల్లీ

తెలంగాణ బీజేపీ ఎంపీలు మరింత యాక్టివ్‌గా ఉండాలంటూ వారికి ప్రధాని నరేంద్ర మోదీ క్లాస్ పీకారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరించాలన్నారు. గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే అవకాశం మిస్సయింది. అది నాకు చాలా ఆవేదన కలిగించిందంటూ ఎంపీలతో మోదీ అన్నారు. తెలంగాణలో పార్టీ ఎందుకు వెనుకబడింది. 8 మంది ఎంపీలు ఉన్న ప్రధాన ప్రతిపక్షంగా ఎందుకు ఎదగలేకపోతున్నారు? అంటూ ప్రధాని మోదీ ప్రశ్నలు గుప్పించారు. ప్రజల్లో పార్టీకి ఆదరణ ఉన్నా నాయకులు పనిచేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రధాని మోదీ.. గ్రూపు తగాదాలు వీడి ఐకమత్యంతో పని చేయాలన్నారు. రాష్ట్రంలో పార్టీ బలపడేలా దూకుడుగా పని చేయాలని సూచించారు. ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరించాలి. కేంద్ర ప్రభుత్వ - మిగతా3లో



## నాపై తప్పుడు ప్రచారం
# జరుగుతోంది

- ‘కోర్టు నాకు ఎన్‌బీడబ్ల్యూ జారీ చేయలేదు
- నాన్ బెయిలబుల్ వారెంట్..
- తప్పుడు ప్రచారమన్న కొండా సురేఖ
- వచ్చే ఏడాది ఫిబ్రవరి 5న కోర్టుకు రావాలని చెప్పింది

హైదరాబాద్

తనకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయ్యిందన్న కథనాలపై తెలంగాణ మంత్రి కొండా సురేఖ సీరియస్ అయ్యారు. తనకు ఎలాంటి వారెంట్ జారీ కాలేదని.. కోర్టుకు హాజరు కావాలని మాత్రమే కబురు అందిందని స్పష్టత ఇచ్చారు. ఈ క్రమంలో తనపై తప్పుడు ప్రచారం జరుగుతోందని మండిపడ్డారామె. ఇదిలా ఉంటే.. - మిగతా3లో



## ఆర్థిక వ్యవస్థలో నగదు లభ్యత పెంచేందుకు చర్యలు

- రూ.50 వేల కోట్ల బాండ్లు కొనుగోలు చేసిన ఆర్బీఐ
- తొలి విడతగా రూ. 50,000 కోట్ల ప్రభుత్వ బాండ్ల కొనుగోలు
- మొత్తం రూ. లక్ష కోట్ల నగదును వ్యవస్థలోకి పంపనున్న ఆర్బీఐ
- బ్యాంకులకు తగినంత నగదు అందిస్తామని ఆర్బీఐ గవర్నర్ హామీ



## అమిత్ షా తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉన్నారు

- ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చ సమయంలో అమిత్ షా ఆందోళనగా, ఒత్తిడికి గురైనట్లు కనిపించారని
- ఆయన చేతులు వణుకుతున్నాయి. ఆయన వాడిన భాష కూడా సరిగా లేదు.
- సభలో తాను ఏం మాట్లాడాలో అన్నది ఎవరూ నిర్దేశించలేరు
- ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

## రూ.1.40 లక్షల కోట్లు ఆదా!



- ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ వాడకంపై కొందరు ఆందోళనల చెందుతున్నారు
- కానీ ఇథనాల్ కలిపిన పెట్రోల్ ఉపయోగించే కార్లపై ఎటువంటి ప్రతికూల ప్రభావం కనిపించలేదు
- ఇప్పటికే.. దీనికి సంబంధించిన పరీక్షలు కూడా నిర్వహించాం

## అలా అయితే వంటింటి ఆయుధాలతో సిద్ధంగా ఉండండి

- మహిళలకు మమతా బెనర్జీ పిలుపు
- ఎస్ఐఆర్ పేరుతో పేర్లు తొలగిస్తే కిచెన్ టూల్స్‌తో సిద్ధంగా ఉండాలన్న మమతా బెనర్జీ
- ఎస్ఐఆర్ పేరుతో ఓట్లను లాక్కుంటారని హెచ్చరిక
- ఢిల్లీ నుంచి పోలీసులను తీసుకువచ్చి బెదిరిస్తారన్న మమతా బెనర్జీ



# యూఎస్, యూకే కస్టమర్లే టార్గెట్ రూ. 14 కోట్లకు ముంచేశారు

బెంగళూరు పోలీసులు ఒక అంతర్జాతీయ సైబర్ క్రైమ్ సిండికేట్‌ను ఛేదించారు. మైక్రోసాఫ్ట్ టెక్నికల్ సపోర్ట్ సిబ్బందిగా నటిస్తూ వైట్‌ఫీల్డ్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న నటిస్తూ వందలాది విదేశీయులను మోసం చేస్తున్నారనే ఆరోపణలతో 21 మంది అనుమానితులను అరెస్టు చేశారు. టైమ్స్ ఆఫ్ ఇండియా కథనం ప్రకారం 21 మంది సిబ్బందిని స్థానిక కోర్టు ముందు హాజరుపరిచి పోలీసు కస్టడీకి తరలించారు. సైబర్ కమాండ్ స్పెషల్ సెల్ మరియు వైట్‌ఫీల్డ్ సైబర్ క్రైమ్ విభాగం నుండి వచ్చిన అధికారులు నవంబర్ 14 - 15 తేదీలలో మస్క్ కమ్యూనికేషన్స్‌పై దాడి చేశారు. డెల్టా భవనం, సిగ్మా సాఫ్ట్ టెక్ పార్క్‌లోని ఆరవ అంతస్తులోని సంస్థ కార్యాలయంలో రెండు రోజుల పాటు జరిగిన ఆపరేషన్‌లో కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, హార్డ్ డిస్క్‌లు, మొబైల్ ఫోన్లు , ఇతర పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు కింగ్‌పిన్‌లు ఇప్పటికీ పరారీలో ఉన్నారు. అమెరికా, యూకేలలో 2022 నుండి ఈ దందా కొనసాగిస్తున్నారని దర్యాప్తు అధికారి ఒకరు తెలిపారు.



ఆగస్టు నుండి ఈ ముఠా అమెరికా, యూకేలలో కనీసం 150 మంది బాధితులను లక్ష్యంగా చేసుకుని, ఒక్కొక్కరిని బిట్‌కాయిన్ %ూుVీ%లలో దాదాపు పదివేల డాలర్లు (సుమారు రూ. 13.5 కోట్లు) డిపాజిట్ చేయమని బలవంతం చేసినట్టు దర్యాప్తు అధికారులు వెల్లడించారు. బాధిత కస్టమర్ల బ్యాంక్ వివరాలను సేకరించే ప్రక్రియలో ఉన్నామని ఒక సీనియర్ %ఖూా% అధికారి తెలిపారు. నిందితులు మైక్రోసాఫ్ట్ గ్లోబల్ టెక్నికల్ సపోర్ట్ సిబ్బంది అని చెప్పి 'ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (%ఖీజ%) ఉల్లంఘనలను' ఉల్లంఘించారంటూ బాధితులను భయపెట్టారు. ఈ నెపంతో, వారు నకిలీ భద్రతా పరిష్కారాలు , సమ్మతి విధానాల కోసం పెద్ద మొత్తాలను వసూలు చేశారు.

మస్క్ కమ్యూనికేషన్స్ ఆగస్టులో నెలకు రూ.5 లక్షలకు 4,500 చదరపు అడుగుల కార్యాలయాన్ని అద్దెకు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అమెరికా వినియోగదారులను లక్ష్యంగా ని హానికరమైన ఫేస్‌బుక్ ప్రకటనలిచ్చారు.ఇవి ఇతర చట్టబద్ధమైన భద్రతా హెచ్చరికలు లేదా సేవా లింక్‌లాగానే ఉంటాయి. కనిపించకుండా ఎంబెడెడ్ కోడ్ ఉంటుంది. ఒక వినియోగదారు ప్రకటనపై క్లిక్ చేయగానే మైక్రోసాఫ్ట్ గ్లోబల్ టెక్నికల్ సపోర్ట్ నుండి వచ్చినట్లు మెసేజ్ పాప్ అప్ అవుతుంది. నకిలీ హెల్ప్‌లైన్ నంబర్‌కూడా డిస్‌ప్లే అవుతుందని దర్యాప్తు అధికారులు వివరించారు. బాధితులు ఆ నంబర్‌కు కాల్ చేసినప్పుడు, వారి కంప్యూటర్ హ్యాక్ చేసి, %ఖూ% చిరునామా,బ్యాంకింగ్ డేటా చోరీ చేస్తారని పేర్కొన్నారు. ఆ తర్వాత వారు బిట్‌కాయిన్ %ూుVీ%ల ద్వారా బాధితులను భారీ మొత్తాలు చెల్లించమని బలవంతం చేశారు. మస్క్ కమ్యూనికేషన్స్ 83 మంది ఉద్యోగలున్నారు. వారిలో 21 మంది సాంకేతిక సిబ్బంది ఈ స్కామ్‌లో ప్రత్యక్షంగా పాల్గొన్నారని పోలీసులు తెలిపారు. వారికి నెలకు రూ. 15,000 నుండి రూ. 25,000 వరకు జీతాలు చెల్లించారు. ఇదిలా ఉండగా, అహ్మదాబాద్‌కు చెందిన రవి చౌహాన్ అనే వ్యక్తి సుమారు 85 మంది సిబ్బందిని నియమించగా, అతన్ని గత నెలలో అరెస్టు చేయడంతో మొత్తం అరెస్టుల సంఖ్య 22కి చేరింది.

# అలా అయితే వంటింటి ఆయుధాలతో సిద్ధంగా ఉండండి


ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగింపునకు గురైతే, మహిళలు వంటింటి ఆయుధాలతో (కిచెన్ టూల్స్)తో సిద్ధంగా ఉండాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్ అనంతరం పేర్లు తొలగింపునకు గురైతే ఊరుకునేది లేదని ఆమె అన్నారు. ఎస్ఐఆర్ పేరుతో మీ తల్లులు, సోదరీమణుల ఓట్లను లాక్కుంటారని ఆమె హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఢిల్లీ నుంచి పోలీసులను తీసుకువచ్చి బెదిరిస్తారని ఆమె ఆరోపించారు. జాబితాలో మీ పేరు లేకపోతే మీ వంటగదిలో వాడే వస్తువులే మీ బలమని ఆమె పేర్కొన్నారు. మహిళలు ముందుండి పోరాడతారని ఆమె అన్నారు. మహిళలు బలవంతులా, బీజేపీ బలమైన పార్టీయా చూడాలనుకుంటున్నానని ఆమె వ్యాఖ్యానించారు. తాను లౌకికవాదాన్ని నమ్ముతానని ఆమె స్పష్టం చేశారు. బెంగాల్ ప్రజలను విభజించేందుకు ఎన్నికల సమయంలో బీజేపీ డబ్బులు పంచుతోందని, ఇతర రాష్ట్రాల నుంచి మనుషులను కూడా దింపుతోందని ఆమె విమర్శించారు. రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, రవీంద్రనాథ్ ఠాగూర్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి మహనీయులు ఎన్నడూ ప్రజలను విభజించేలా వ్యవహరించలేదని ఆమె అన్నారు. స్వాతంత్ర్యం కోసం బెంగాల్ ప్రజలు ప్రాణాలు త్యాగం చేశారని, ఇప్పుడు భారత పౌరులుగా మనం



దానిని నిరూపించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

# పాకిస్థాన్‌పై అమెరికా మరోసారి ప్రేమ.. 686 మిలియన్ డాలర్ల రక్షణ ఒప్పందానికి ఆమోదం

పాకిస్థాన్‌కు భారీ సైనిక సాయం అందించేందుకు అమెరికా ముందుకొచ్చింది. పాక్ వైమానిక దళానికి చెందిన %ఖీ%-16 యుద్ధ విమానాల ఆధునికీకరణ కోసం సుమారు 686 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 5,700 కోట్లు) విలువైన ఒప్పందానికి ఆమోదం తెలిపింది. ఈ డీల్‌లో భాగంగా అత్యాధునిక టెక్నాలజీ, విడిభాగాలు, శిక్షణ వంటివి అందించనుంది. అమెరికా రక్షణ భద్రతా సహకార సంస్థ యూఎస్ కాంగ్రెస్‌కు పంపిన లేఖను ఉటంకిస్తూ 'డాన్' పత్రిక ఈ వివరాలను వెల్లడించింది. ఈ ప్యాకేజీలో లింక్-16 వ్యవస్థలు, క్రిప్టోగ్రాఫిక్ పరికరాలు, ఏవియానిక్స్ అప్‌డేట్స్, సమగ్ర లాజిస్టికల్ సపోర్ట్ వంటివి ఉన్నాయి. ఈ ప్రతిపాదనపై యూఎస్ కాంగ్రెస్‌లో 30 రోజుల పాటు సమీక్ష జరగనుంది. ఈ కీలక పరిణామాలను భారత్ చాలా నిశితంగా గమనిస్తోంది. %ఖీ%-16 విమానాలను తయారు చేసే టెక్సాస్‌కు చెందిన లాక్‌హీడ్ మార్టిన్ కంపెనీ ఈ ప్రాజెక్టుకు ప్రధాన కాంట్రాక్టర్‌గా వ్యవహరించనుంది. పాకిస్థాన్ %ఖీ%-16 విమానాల నిర్వహణ, కార్యాచరణ భద్రతను మెరుగుపరచడానికే ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు అమెరికా స్పష్టం చేసింది. ఈ ఒప్పందం వల్ల ఈ ప్రాంతంలో సైనిక సమతుల్యత దెబ్బతినదని, తమ రక్షణ సన్నద్ధతపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండదని తన లేఖలో పేర్కొంది.



ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో అమెరికా, మిత్రపక్షాలతో కలిసి పనిచేసేందుకు పాకిస్థాన్‌కు ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుందని తెలిపింది. ఈ ఆధునికీకరణతో %ఖీ%-16 విమానాల జీవితకాలం 2040 వరకు పెరుగుతుందని వివరించింది. 2021లోనే పాకిస్థాన్ ఈ అప్‌గ్రేడ్‌ల కోసం అభ్యర్థించినప్పటికీ, అప్పటి పరిస్థితుల నేపథ్యంలో అమెరికా స్పందించలేదు. ఇప్పుడు ఈ ఒప్పందానికి ఆమోదం తెలపడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## సామాన్యులకు తత్కాల్ టిక్కెట్లు అందేలా రిజర్వేషన్ వ్యవస్థను తీర్చిదిద్దాం: అశ్వినీ వైష్ణవ్

సామాన్యులకు సాధారణ, తత్కాల్ టిక్కెట్లు అందుబాటులో ఉండేలా రిజర్వేషన్ వ్యవస్థను తీర్చిదిద్దేందుకు అనేక చర్యలు తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. తత్కాల్ వ్యవస్థలో పారదర్శకతను తీసుకువచ్చేందుకు ఆధార్ ఆధారిత ఓటీపీ వ్యవస్థను దశలవారీగా అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు లోక్‌సభలో ఆయన ఒక ప్రశ్నకు గురువారం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. తత్కాల్ టిక్కెట్ల జారీ విషయంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టడంతో పాటు ఐఆర్‌సీటీసీ ఖాతాల ఏరివేతను కూడా చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 3.02 కోట్ల



అనుమానాస్పద యూజర్ ఐడీలను డీయాక్టివేట్ చేసినట్లు వెల్లడించారు. ఆకామయ్ వంటి యాంటీ బాట్ టెక్నాలజీని వినియోగించి నకిలీ, ఆటోమేటెడ్ ప్రయత్నాలను అడ్డుకున్నామని అన్నారు. ప్రస్తుతం 322 రైళ్లకు ఆధార్ ఆధారిత ఓటీపీ వ్యవస్థను వర్తింపజేశామని ఆయన అన్నారు. దీని ద్వారా ఆయా రైళ్లలో తత్కాల్ టిక్కెట్ల అందుబాటు సమయం దాదాపు 65 శాతం మేర పెరిగిందని తెలిపారు. అలాగే రిజర్వేషన్ కౌంటర్ల వద్ద తత్కాల్ బుకింగ్స్‌కు ఓటీపీ వెరిఫికేషన్ విధానాన్ని డిసెంబర్ 4 వరకు 211 రైళ్లకు వర్తింపజేసినట్లు తెలిపారు. దీనివల్ల 96 పాపులర్ రైళ్ల టిక్కెట్ల అందుబాటు సమయం 95 శాతం మేర పెరిగిందని కేంద్ర మంత్రి వెల్లడించారు.

## ఆర్థిక వ్యవస్థలో నగదు లభ్యత పెంచేందుకు చర్యలు

దేశ ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక చర్యలు చేపట్టింది. బ్యాంకింగ్ వ్యవస్థలో నగదు లభ్యతను (లిక్విడిటీ) పెంచేందుకు, మార్కెట్ నుంచి రూ. 50,000 కోట్ల విలువైన ప్రభుత్వ బాండ్లను కొనుగోలు చేసింది. గత వారం ప్రకటించిన ద్రవ్యపరపతి విధానంలో భాగంగా, మొత్తం రూ. లక్ష కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీలను కొనుగోలు చేయనున్నట్లు ఆర్బీఐ తెలిపింది. ఇందులో భాగంగా తొలి విడత కొనుగోలును డిసెంబర్ 11న పూర్తి చేసింది. రెండో విడతలో మరో రూ. 50,000 కోట్ల బాండ్లను డిసెంబర్ 18న కొనుగోలు చేయనుంది. దీనికి అదనంగా, డిసెంబర్ 16న ఫారెక్స్ స్వాప్ ద్వారా మరో 5 బిలియన్ డాలర్ల నగదును కూడా వ్యవస్థలోకి చొప్పించనుంది. ఇటీవల రూపాయి విలువ పతనం కాకుండా నిరోధించేందుకు ఆర్బీఐ పెద్ద ఎత్తున డాలర్లను విక్రయించింది. ఈ ప్రక్రియ వల్ల బ్యాంకింగ్ వ్యవస్థ నుంచి భారీగా నగదు బయటకు వెళ్లిపోయింది. ఈ పరిణామం వడ్డీ రేట్లపై ఒత్తిడి పెంచుతుండటంతో, దాన్ని సరిదిద్దేందుకు ఆర్బీఐ ఈ తాజా చర్యలు చేపట్టింది. గత శుక్రవారం ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ, "బ్యాంకింగ్ వ్యవస్థలో ద్రవ్య లభ్యత సరిపడా ఉండేలా చూస్తాం. మానిటరీ ట్రాన్స్‌మిషన్ సక్రమంగా జరుగుతోంది, దానికి పూర్తి మద్దతు ఇస్తాం" అని స్పష్టం చేశారు. బ్యాంకులు సజావుగా పనిచేయడానికి అవసరమైన నిధులు అందుబాటులో ఉంచడమే తమ ప్రాధాన్యత అని ఆయన వివరించారు.

## అమిత్ షా తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉన్నారు



పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా లోక్‌సభలో బుధవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగిన విషయం తెలిసిందే. ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా అమిత్ షా ప్రసంగాన్ని రాహుల్ గాంధీ అడ్డుకున్నారు. ఓటర్ల జాబితాల్లో జరిగిన అవకతవకలపై చర్చ జరుపాలని సవాల్ చేశారు. దీంతో అమిత్ షా ఎదురుదాడికి దిగారు. సభలో తాను ఏం మాట్లాడాలో అన్నది ఎవరూ నిర్దేశించలేరని అన్నారు. అయితే, షా ప్రసంగాన్ని ఉద్దేశించి రాహుల్ తాజాగా స్పందించారు. ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చ సమయంలో అమిత్ షా ఆందోళనగా, ఒత్తిడికి గురైనట్లు కనిపించారని రాహుల్ అన్నారు. ఆయన వాడిన భాష కూడా సరిగా లేదని వ్యాఖ్యానించారు. 'నిన్న పార్లమెంటులో అమిత్‌షా జీ చాలా ఆందోళనగా కనిపించారు. ఆయన చేతులు వణుకుతున్నాయి. ఆయన వాడిన భాష కూడా సరిగా లేదు. అమిత్‌షా తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉన్నారు. ఇది నిన్న దేశమంతా చూసింది. ఆయన ఏ ప్రశ్నకూ సరిగా సమాధానం ఇవ్వలేదు. వేటికీ ఆధారం చూపలేదు. మీడియా సమావేశంలో అమిత్‌షాని నాతో చర్చకు రావాలని సవాల్ విసిరాను. దానికి కూడా ఆయన నుంచి ఎలాంటి స్పందనా రాలేదు' అని రాహుల్ వ్యాఖ్యానించారు. కాగా, బుధవారం లోక్‌సభలో అమిత్ షా 90 నిమిషాల పాటూ ప్రసంగించారు. ఓటర్ల జాబితా నవీకరణ, అర్హత కలిగిన ఓటర్లను నిర్ధారించడం లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) జరుగుతున్నదని అమిత్ షా తెలిపారు. ప్రతిపక్షాలు దీనిపై కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయని విమర్శించారు. 'మీరు గెలిచినప్పుడు ఓటర్ల జాబితాలు ఖచ్చితంగా ఉంటాయి. మీరు కొత్త బట్టలు ధరించి ప్రమాణం చేస్తారు. కానీ బీహార్‌లో లాగా మీరు ఓడిపోయినప్పుడు ఓటర్ల జాబితాలో సమస్య ఉందని అంటారు. ఈ ద్వంద్వ ప్రమాణాలు పని చేయవు' అని ఆయన ఎగతాళి చేశారు. మరోవైపు ఓటర్ల జాబితాలపై రాహుల్ గాంధీ నిర్వహించిన మీడియా సమావేశాలు, ఓటు చోరీని 'హైడ్రోజన్ బాంబు'గా పేర్కొనడంపై అమిత్ షా మండిపడ్డారు. 'ప్రతిపక్ష నాయకుడు 'ఓటు చోరీ' గురించి మాట్లాడారు. అయితే కొన్ని కుటుంబాలు తరతరాలుగా ఓటు దొంగలు' అంటూ పరోక్షంగా నెహ్రూ, ఇందిరా గాంధీ కుటుంబాలను ఆయన విమర్శించారు.

## రూ.1.40 లక్షల కోట్లు ఆదా!

ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ (ఈ-20 పెట్రోల్) వినియోగించడం వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, దీనివల్ల పెట్రోల్ దిగుమతులు గణనీయంగా తగ్గుతుందని కేంద్ర రోడ్డు రవాణా %ు% రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ చెబుతూనే ఉన్నారు. ఇప్పుడు తాజాగా ఈ చర్య కారణంగా..



రూ. 1.40 లక్షల కోట్లకు పైగా విదేశీ మారకద్రవ్యం ఆదా అయిందని లోక్‌సభలో వెల్లడించారు. ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ వాడకంపై కొందరు ఆందోళనల చెందుతున్నారు. కానీ ఇథనాల్ కలిపిన పెట్రోల్ ఉపయోగించే కార్లపై ఎటువంటి ప్రతికూల ప్రభావం కనిపించలేదని, ఇప్పటికే.. దీనికి సంబంధించిన పరీక్షలు కూడా నిర్వహించామని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. ఈ-20 పెట్రోల్ తక్కువ కాలుష్య కారకాలను విడుదల చేస్తుంది. ఇది పెట్రోల్, డీజిల్ కంటే కూడా ఉత్తమంగా ఉందని గడ్కరీ అన్నారు. పెట్రోల్‌లో ఇథనాల్ కలపడం వల్ల, ఇథనాల్‌లో ఉపయోగించే ముడి పదార్థాలైన చెరకు, మొక్కజొన్న మొదలైన వాటి వినియోగం పెరుగుతుంది. ఇది రైతులను ఆర్థికంగా ఎదిగేలా చేస్తుందని ఆయన అన్నారు. ఇథనాల్ బ్లెండింగ్ కార్యక్రమం అమలు తర్వాత.. గతంలో ముడి చమురు దిగుమతులకు ఖర్చు చేసిన డబ్బు ఇప్పుడు రైతులకు చేరుతోందని, దీంతో అన్నదాతలు.. ఊర్జాదాతలు(%జుఅవతీస్త్రఎ +అజవతీం%)గా మారారని పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి అన్నారు. గత 11 సంవత్సరాలలో.. ఇథనాల్ వినియోగం, సరఫరా కారణంగా 2014-15 నుంచి 2025 జూలై 2025 వరకు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు రూ.1,40,000 కోట్లకు పైగా విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేశాయని ఆయన అన్నారు.

## ఎస్.ఐ.ఆర్‌పై ఈసీ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఏడు రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా సవరణ గడువును పెంచుతున్నట్లు ప్రకటించింది. తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, అండమాన్ అండ్ నికోబార్, ఉత్తరప్రదేశ్,కేరళలో ఓటర్ల జాబితా సవరణ గడువు వారం రోజులకు పొడిగించింది. తమిళనాడు,గుజరాత్ (డిసెంబర్ 14), మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అండమాన్ అండమాన్ నికోబార్ దీవులు (డిసెంబర్ 18), ఉత్తర ప్రదేశ్ (డిసెంబర్ 26)కు పొడిగిస్తున్నట్లు తెలిపింది. కాగా, గోవా, లక్షద్వీప్, రాజస్థాన్,పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా సవరణ గడువు ఈరోజు ముగిసింది.



# హైదరాబాద్ గ్లోబల్ సినీ హబ్.. రేవంత్‌తో చిరంజీవి ప్లాన్!



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ఫ్యూచర్ సిటీలో రెండు రోజులునిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబస్ సమ్మిట్ ముగిసింది. రెండో రోజు అనేక మంది సినీ ప్రముఖులు హాజరయ్యారు. భారీగా పెట్టుబడులకు వ్యాపారులు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నారు. ఇక ఈ సమ్మిట్‌కు సినిమా ఇండస్ట్రీ ప్రతినిధిగా వచ్చానని చెప్పిన చిరంజీవి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విజన్‌ను ప్రశంసించారు. ఇండస్ట్రీ విజన్ చాలా బాగుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో సల్మాన్ ఖాన్, అజయ్ దేవగన్ వంటి ప్రముఖులు ఆధునిక స్టూడియోలను ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.గ్లోబల్ సమ్మిట్ వేదికపై అన్ని భాషల సినిమాలకు స్థానమివ్వాలని, హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయిలో ఒక సినిమా హబ్‌గా తీర్చిదిద్దాలని రేవంత్ రెడ్డి సంకల్పం ప్రతిష్ఠాత్మకమైందని చిరంజీవి అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం కూడా వినోద రంగ అభివృద్ధికి వేవ్స్ కార్యక్రమం ద్వారా సహకారం అందిస్తున్నారు.సినీరంగానికి సంబంధించిన 24 శాఖలకు సంబంధించిన నైపుణ్య అభివృద్ధి కోసం ప్రత్యేక శిక్షణ సంస్థ అవసరమని చిరంజీవి సూచించారు. దీనితో తెలంగాణ వినోద రంగంలో యువ ప్రతిభలకు మంచి అవకాశాలు లభిస్తాయని విశ్వసిస్తున్నారు. హైదరాబాద్ అందుబాటులో ఉన్న వనరులు, ట్రాన్స్‌పోర్ట్, మల్టీ లాంగ్వేజ్ కారణంగా గ్లోబల్ సినిమాల షూటింగ్‌కి అనువైన వాతావరణమని మెగాస్టార్ అభిప్రాయపడ్డారు.ఈ విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సినీ పరిశ్రమపై గౌరవం, వారి విజయం ప్రశంసలను మెగా స్టార్ చిరంజీవి ముఖ్యంగా ప్రచారం చేశారు.రెండు రోజుల కార్యక్రమం సక్సెస్ అయింది. మొదటి రోజు 3 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా, రెండో రోజు మరో రూ.2 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు వచ్చాయి. ఈమేరకు దేశీయ, అంతర్జాతీయ సంస్థలు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయి. మొత్తంగా సీఎం రేవంత్ తన 2047 విజన్ డాక్యుమెంట్‌తో పెట్టుబడిదారులను ఆకట్టుకున్నారు.

**కోర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా..**

తెలంగాణ ప్రభుత్వం గ్లోబల్ సమిట్‌లో అంచనా వేసిన రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంటులో రాష్ట్రాన్ని 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు స్పష్టమైన ప్రణాళికలు ప్రతిపాదించబడ్డాయి. ఈ అభివృద్ధి వ్యూహం 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.డాక్యుమెంట్‌లో రాష్ట్రాన్ని మూడు ప్రాంతాలుగా విభజించి (కోర్: నగర పరిసరాలు, ప్యూర్: పెద్ద పట్టణాలు, రేర్: గ్రామీణ వ్యవసాయ ప్రాంతాలు) ప్రతి ప్రాంత అభివృద్ధికి ప్రత్యేకమైన ప్రణాళికలు రూపొందించబడ్డాయి. ఈ విధానం పేదరిక నిర్మూలన, పెట్టుబడుల ఆకర్షణ, పాలనా పారదర్శకత వంటి అంశాలను కేంద్రీకరించి సమగ్ర సాంకేతిక, సామాజిక ప్రగతిని లక్ష్యంగా పెట్టుకున్నది.తయారీకి రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లక్షల మందికి పైగా ప్రజలను సలహా కోసం అనుమతించి, అభిప్రాయాలు సేకరించింది. ప్రజల భాగస్వామ్యం కారణంగా ఈ డాక్యుమెంట్ నమ్మదగిన, సమర్థవంతమైన మార్గదర్శకంగా నిలిచి, తెలంగాణ అభివృద్ధి పథం అంతర్జాతీయ పాఠ్యాంశంగా మారడం సాధ్యమవుతుందన్న విశ్వాసం ఉంది.సమిట్‌లో పాల్గొన్న అంతర్జాతీయ ఆర్థిక నిపుణులు, పారిశ్రామిక వేత్తలు తెలంగాణ మోడల్‌ను విశిష్టతగా అభిప్రాయపడ్డారు. ప్రత్యేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం, పెట్టుబడుల అందుబాటు వద్ధి, సాంకేతిక పరిజ్ఞాన వాతావరణం ప్రతిష్ఠాత్మకంగా పొందుపరిచారు. భారత్ ఫ్యూచర్ సిటీ, డ్రైపోర్ట్, బుల్లెట్ రైలు ప్రాజెక్టులు, రీజినల్ రింగ్ రోడ్లు వంటి ఆధునిక మౌలిక నిర్మాణాలు రాష్ట్ర ప్రగతికి కీలక మార్గదర్శకాలుగా మారతాయని అభిప్రాయపడ్డారు. ఇలాంటి ప్రాజెక్టులు పెట్టుబడులు, పరిశోధన, ప్రగతి వాతావరణాల్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.వివిధ వర్గాల సంక్షేమం, ఆరోగ్యం, విద్య, నైపుణ్య అభివృద్ధి, జీవనోపాధి విషయాలను ప్రధాన ప్రముఖ అంశాలుగా ఉంచి సమగ్ర సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణ, నీటి వనరుల శుభ్రత, టూరిజం అభివృద్ధి వంటి రంగాలు కూడా దీర్ఘకాలిత లక్ష్యాలుగా పేర్కొన్నాయి.ప్రభుత్వం పలు కంపెనీలతో పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చి, వ్యాపార వాతావరణాన్ని మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటోంది. తెలంగాణలో అభివృద్ధితో ప్రతి ప్రాంతానికి, ప్రతి వర్గానికి అవకాశాలు అందాలని స్పష్టంగా భావిస్తోంది. మొత్తంగా రేవంత్ విజన్ డాక్యుమెంట్ జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులు, వ్యాపారుల ప్రశంసలు అందుకోవడంతోపాటు రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను రాబట్టింది.

# ఆ నగరం చుట్టూ 70 కి.మీ రింగు రోడ్డు.. మార్చిలో పనులు ప్రారంభం, మారనున్న రూపురేఖలు



**వరంగల్ :** వరంగల్ నగరానికి మహర్దశ పట్టనుంది. దశాబ్దాలుగా అసంపూర్తిగా ఉన్న 70 కిలోమీటర్ల రింగురోడ్డు నిర్మాణానికి వచ్చే ఏడాది మార్చి నాటికి శంకుస్థాపన జరగనుంది. మిగిలిన 41 కిలోమీటర్ల దక్షిణ భాగం నిర్మాణంపై కేంద్రం సానుకూలత చూపడంతో.. ఔఊ-563 విస్తరణతో కలిపి ఈ పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. తెలంగాణ రెండో రాజధానిగా రూపుదిద్దుకుంటున్న వరంగల్ పట్టణానికి మహర్దశ పట్టనుంది. నగరం చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి త్వరలోనే మోక్షం లభించనుంది. ఇటీవల నర్సంపేటలో జరిగిన ప్రజా విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే ఏడాది మార్చి నెలాఖరు కల్లా వరంగల్ రింగురోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనతో దశాబ్దాలుగా అసంపూర్తిగా ఉన్న ఈ రోడ్డు నిర్మాణంపై ఆశలు చిగురించాయి. 70 కిలోమీటర్ల మేర ప్రతిపాదించబడిన ఈ రింగురోడ్డులో.. గతంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా కేవలం 29 కిలోమీటర్ల ఉత్తర భాగం మాత్రమే పూర్తి అయింది. మిగిలిన 41 కిలోమీటర్ల దక్షిణ భాగం నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఇంతకాలం కేంద్రం నుంచి సానుకూల స్పందన లభించలేదు. అయితే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని కేంద్రం పరిశీలనలోకి తీసుకుంది.ఉమ్మడి రాష్ట్రంలోనే వరంగల్ నగరం చుట్టూ 70 కిలోమీటర్ల రింగురోడ్డు ప్రతిపాదన వచ్చింది. ఆ సమయంలో జిల్లాల్లో అవుటర్ రింగురోడ్ల నిర్మాణాలకు ప్రణాళికలు లేవు. నేషనల్ హైవే-163 రహదారి ములుగు-ఏటూరునాగారం మీదుగా ఛత్తీస్‌గఢ్‌లోని భూపాలపట్నానికి వెళ్లాల్సి రావడంతో వరంగల్ నగరం మధ్యలో ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా ఉండేందుకు బైపాస్ నిర్మాణం ఆలోచన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అవుటర్ రింగురోడ్డు ఆలోచనను కేంద్రానికి చెప్పగా.. ఎన్‌హెచ్-163 రెండు రాష్ట్రాల మధ్య కీలకమైన రోడ్డు కావడంతో మొత్తం ఔటర్‌ను చేపట్టలేమని కేంద్రం తెలిపింది. కేవలం బైపాస్ అవసరమైన భాగం వరకు మాత్రమే అంటే 29 కిలోమీటర్ల అవుటర్ రోడ్ నిర్మాణానికి ఎన్‌హెచ్ఏఐ అంగీకరించి పూర్తి చేసింది. జగిత్యాల మీదుగా ఖమ్మం వైపు వెళ్లే ఔఊ-563 రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించేందుకు కేంద్రం నిర్ణయించింది. ఈ రహదారి కూడా వరంగల్ మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి ఉన్నందున భవిష్యత్తులో మళ్లీ ట్రాఫిక్ సమస్య ఏర్పడే అవకాశం ఉంది. ఈ క్రమంలో మళ్లీ బైపాస్ ఆలోచన చేయాల్సి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం మిగిలి ఉన్న అవుటర్ దక్షిణ భాగం నిర్మాణాన్ని చేపట్టాలని కేంద్రాన్ని కోరింది. దీంతో ఔఊ-563 నాలుగు లైన్ల విస్తరణ పనులతో కలుపుకొని బైపాస్ స్థానంలో రింగురోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు అందాయి. మిగిలిన 41 కిలోమీటర్లలో సుమారు 33 కిలోమీటర్ల అవుటర్ భాగం నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ 70 కిలోమీటర్ల రింగురోడ్డు పూర్తి అయితే వరంగల్ పట్టణం మరింత అభివృద్ధి చెందనుంది.

## రేవంత్ సర్కార్ సరికొత్త రికార్డు.. బీఆర్ఎస్ హయాం కంటే రెట్టింపు, 2 ఏళ్లలో రూ.1685 కోట్లు పంపిణీ

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం కొత్త రికార్డు సృష్టించింది. సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీకి సంబంధించి అరుదైన మైలురాయిని అందుకుంది. అధికారంలోకి వచ్చిన గత రెండేళ్లలో 3.76 లక్షల మంది లబ్ధిదారులకు డబ్బులు అందించించి. ఆపదలో ఉన్నవారికి ఏకంగా రూ. 1,685.79 కోట్ల వైద్య సహాయం అందించింది. ఇక గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన నిధులతో పోలిస్తే.. ఇది దాదాపు రెట్టింపు అని అధికార వర్గాలు వెల్లడించాయి.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇటీవలె రెండేళ్లు పూర్తి చేసుకున్న వేళ.. తాజాగా ప్రభుత్వం ముఖ్యమైన రికార్డును అందుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త రికార్డును దక్కించుకుంది. 2023 డిసెంబర్ 7వ తేదీ నుంచి 2025 డిసెంబర్ 6వ తేదీ వరకు గత రెండేళ్లలో మొత్తం 3,76,373 మంది లబ్ధిదారులకు రూ. 1,685.79 కోట్ల వైద్య సహాయాన్ని అందించినట్లు గణాంకాలు చెబుతున్నాయి.ఇక గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు.. ఏటా సగటున రూ. 450 కోట్లు మాత్రమే సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ అయ్యేది. కానీ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంవత్సరానికి సగటున రూ. 850 కోట్ల మేర నిధులను వెచ్చించినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఈ గణాంకాలు పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ఎంతటి ప్రాధాన్యత ఇస్తోందో స్పష్టం చేస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి.ఇక సీఎం సహాయ నిధి ద్వారా రాష్ట్ర ప్రజలకు వైద్య సహాయం రెండు ప్రధాన విధానాల్లో అందుతోంది. మొదటిది లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) విధానం ద్వారా 27,421 మంది లబ్ధిదారులకు రూ. 533.69 కోట్ల సహాయాన్ని అందించారు. ఈ సహాయం నిమ్స్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి వంటి ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం ముందుగానే ఖర్చు భరించేందుకు విడుదల చేశారు. ఈ లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా నిమ్స్ ఆస్పత్రిలో ఎక్కువగా కేసులు మంజూరు కావడం వల్ల పేదలకు అత్యాధునిక వైద్య సేవలు ఆర్థిక భారం లేకుండా అందుబాటులోకి వచ్చాయని సర్కార్ పేర్కొంది.ఇక రెండో మార్గం.. వివిధ రకాల అనారోగ్యం, రోగాలతో ప్రైవేటు లేదా కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స తీసుకున్న వారు.. అక్కడ ట్రీట్‌మెంట్ ఖర్చులు చెల్లిస్తారు. ఆ తర్వాత సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకుని.. తిరిగి పొందే రీయింబర్స్‌మెంట్ విధానం ద్వారా అందిస్తున్నారు. ఈ విధానంలో గత 2 ఏళ్లలో రాష్ట్రంలో 3,48,952 మందికి రూ.1,152.10 కోట్లు అందించినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి.

## తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జోరు

-మొదటిపేజీ తరువాయి

కోరుట్ల మండలం తిమ్మయ్యపల్లె గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తల్లి, కుమార్తె మధ్య పోటీ నెలకొంది. రిజర్వేషన్‌లో బీసీ మహిళకు కేటాయించడంతో శివరాత్రి గంగవ్వను బీఆర్ఎస్ బలపరచగా, ఆమె కుమార్తె సుమలతను కాంగ్రెస్ బలపరిచింది. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపులో తల్లి గంగవ్వపై కుమార్తె సుమలత 91 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మొదటి విడతలో 3,834 సర్పంచ్ పదవులకు ఎన్నికలు జరగగా, ఏకగ్రీవాలతో కలుపుకుని 776 మందికి పైగా కాంగ్రెస్ మద్దతుదారులు విజయం సాధించారు. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు 312 మంది, బీజేపీ బలపరిచిన అభ్యర్థులు 63 మంది, ఇతరులు బలపరిచిన 164 మంది అభ్యర్థులు విజయం సాధించారు. మొదటి విడతలో 3,834 సర్పంచ్ పదవులకు 12,960 మంది అభ్యర్థులు, 27,628 వార్డులకు 65,455 మంది పోటీ పడ్డారు. యాదాద్రి జిల్లా లక్ష్మక్కపల్లిలో సర్పంచ్ అభ్యర్థులకు ఇద్దరికీ సమానంగా ఓట్లు వచ్చాయి. లాటరీ తీయడంతో డ్రాలో బీఆర్ఎస్ మద్దతుదారు ఇండ్ల రాజయ్య విజయం సాధించారు.

## దూకుడు పెంచాలి

-మొదటిపేజీ తరువాయి

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండండి. నిత్యం ప్రజలతో నిరంతర సంబంధాలు ఉండాలంటూ బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో ఎంపీలకు ప్రధాని మోదీ హితబోధ చేశారు. కాగా, ఎన్డీఏ ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ విందు ఏర్పాటు చేశారు. ప్రధాని అధికారిక నివాసంలో విందు కార్యక్రమం జరగనుంది. విందు ఏర్పాట్లను కేంద్ర మంత్రులు పర్యవేక్షిస్తున్నారు. ఎంపీలను సమన్వయం చేసే బాధ్యతలు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజుకి అప్పగించారు. విందు కార్యక్రమంలో 54 టేబుళ్లు ఏర్పాటు చేశారు. ప్రతి టేబుల్‌కు ఒక కేంద్రమంత్రి కూర్చునే ఏర్పాట్లు చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం అనంతరం విందు కార్యక్రమం ఏర్పాటు చేసిన ప్రధాని.. ఎన్డీఏ భాగస్వామి పక్షాల మధ్య మరింత సమన్వయం, ప్రభుత్వ పథకాలను ముందుకు తీసుకెళ్లడం తదితర అంశాలపై మోదీ మాట్లాడనున్నారు.

## ఇంటర్నేషనల్ స్టార్లు రాబోతున్నారు



-మొదటిపేజీ తరువాయి

సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీలో కలిసిన పలువురు నాయకులను ఈ కార్యక్రమానికి రావాలని పిలిచినట్లు చెప్పారు.

ఏఐసీసీ అగ్రనేతలను సీఎం రేవంత్ రెడ్డి కలిసిన సందర్భంలో ఈనెల 8, 9వ తేదీల్లో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ ద్వారా వచ్చిన పెట్టుబడులు గురించి చర్చించినట్లు సమాచారం. ఇవే కాకుండా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సరళి, అనుసరిస్తున్న ప్రణాళికల గురించి మాట్లాడినట్లు సమాచారం.

ఇంటర్నేషనల్ స్టార్లు రాబోతున్నారు

ఈ నెల 13న ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, సీఎం రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. మెస్సీ పర్యటన, ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లపై చర్యలు చేపట్టారు.

మెస్సీ టూర్ వివరాలు : ఈనెల 13వ తేదీ శనివారం రోజున సాయంత్రం 4 గంటలకు లియోనల్? మెస్సీ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. తర్వాత ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మ్యాచ్‌కు హాజరవుతారు. కేవలం ఉప్పల్ స్టేడియంలోనే రాచకొండ కమిషనరేట్‌కు సంబంధించిన పోలీసులు సుమారు 2వేల మందితో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఫలక్‌నూమా ప్యాలెస్‌లో మెస్సీ బస : భద్రత ఏర్పాట్లలో పోలీసులకు అదనంగా స్టేడియం లోపల వెయ్యి మంది వాలంటీర్లు డ్యూటీలో ఉంటారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్, ఉప్పల్ స్టేడియం వరకు ప్రయాణించే మార్గాలు ఇప్పటికే ఫైనల్? అయ్యాయి. 13వ తేదీ రాత్రి కూడా ఫలక్‌నుమా ప్యాలెస్‌లోనే మెస్సీ బస చేస్తారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్యాలెస్ పరిసరాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రస్తుతం ఫలక్?నూమా ప్యాలెస్?ను తాజ్? హెూటల్స్? యాజమాన్యం నిర్వహిస్తోంది.

టికెట్?లు పా ?లు ఉన్నవారికే అనుమతి : ఫలక్?నూమా ప్యాలెస్‌కు రాకపోకలు సాగించే మార్గాలు అక్రమంగా వచ్చేందుకు అవకాశమున్న ప్రాంతాలను పోలీసులను గుర్తిస్తున్నారు. ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌కు టికెట్‌లు, పాస్‌లు ఉన్నవారిని మాత్రమే అనుమతిస్తారు. పాస్?లు లేనివారిని ఎట్టి పరిస్థితుల్లో అనుమితించలేమని నిర్వాహకులు స్పష్టం చేశారు. స్టేడియం దగ్గర రద్దీకి అవకాశం లేకుండా అభిమానులు సహకరించాలని, అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఓ ప్రకటనలో స్పష్టం చేశారు.

## నాపై తప్పుడు ప్రచారం జరుగుతోంది”




-మొదటిపేజీ తరువాయి

నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు నుంచి కొండా సురేఖకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయ్యిందని తొలుత ప్రచారం జరిగింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్రిమినల్ పరువు నష్టం కేసులో ఈ పరిణామం చోటు చేసుకుందన్నది ఆ ప్రచార సారాంశం. “గురువారం (డిసెంబర్ 11, 2025) ఈ కేసు విచారణకు రాగా, నిందితురాలి గైర్హాజరును న్యాయమూర్తి తీవ్రంగా పరిగణించారు. ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా కోర్టుకు హాజరుకాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణమే ఆమెను అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపరచాలని ఆదేశించారు” అని ఆ ప్రచారంలో ఉంది. అయితే దానిని కొండా సురేఖ కాసేపటికి ఖండించారు. “కోర్టు నాకు ఎన్‌బీడబ్ల్యూ జారీ చేయలేదు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 5న కోర్టుకు రావాలని చెప్పింది. నాపై తప్పుడు ప్రచారం జరుగుతోంది” అని అన్నారామె. కేసు వివరాల్లోకి వెళితే.. తనపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తన పరువు ప్రతిష్టలకు భంగం కలిగించాయని కేటీఆర్ పరువు నష్టం దాదా వేశారు. ఈ కేసు ప్రస్తుతం విచారణ దశకు చేరుకుంది. గురువారం రోజున విచారణ ప్రారంభం కావాల్సి ఉండగా, నిందితురాలైన కొండా సురేఖ కోర్టుకు రాలేదు. ఆమె గైర్హాజరుకు సంబంధించి న్యాయస్థానానికి ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడం, మినహాయింపు కోరుతూ పిటిషన్ దాఖలు చేయకపోవడాన్ని కోర్టు తప్పుబట్టినట్లు తెలుస్తోంది.

# తెలుగు భాషకు చార్లెస్ బ్రౌన్ సేవ

పరదేశీయుడైనా, ఆంగ్ల భాష మాతృభాష అయినా, బహు భాషవేత్త అయి ఉండీ, ఈస్ట్ ఇండియా కంపెనీ ఉద్యోగిగా భారత దేశానికి వచ్చి, విధి నిర్వహణ కోసం తెలుగు భాష నేర్చుకుని, నాటికి కరడుగట్టి, మినుకు మినుకుమంటూ, ఆరిపోవడానికి సిద్దంగా ఉన్న తెలుగు భాష ఉద్దరణకు బ్రౌన్ తీసుకున్న చొరవ ప్రశంసనీయం. ఆంగ్లేయులు పురాణాలను ప్రచురించడం, వ్యాఖ్యానాలు రాయించడం, తెలుగు నేర్చుకోవడం కోసం వాచకాలు, వ్యాకరణ గ్రంథాలు రాయడం, ప్రచురించడం, సహస్రాధిక వేమన పద్యాలను వెలికితీసి ప్రచురించడం, పాఠశాలలు స్థాపించి, ఉచిత విద్య నేర్చుకునే అవకాశం కల్పించడం, ప్రాచీన గ్రంథాలను అర్థం చేసుకోవడానికి ఏకంగా నిఘంటువుని అందించడం ద్వారా తెలుగు భాషా, సాహిత్య వికాసానికి బ్రౌన్ అందించిన సేవ అమోఘం, అపూర్వం, అస మానం అనితర సాధ్యం. చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ (నవంబర్ 10, 1798 – డిసెంబర్ 12, 1884) తెలుగు సాహిత్యమునకు విశేష సేవ చేసిన ఆంగ్లేయుడు. తొలి తెలుగు శబ్దకోశమును ఆయనే పరిష్కరించి ప్రచురించాడు. బ్రౌన్ డిక్షనరీని ఇప్పటికి తెలుగులో ప్రామాణికంగా ఉపయోగిస్తారు. సి. పి. బ్రౌన్ 1798 నవంబర్ 10న కలకత్తాలో జన్మించాడు. ఈయన తండ్రి డేవిడ్ బ్రౌన్ పేరొందిన క్రైస్తవ విద్వాంసుడు. తండ్రి మరణించిన తరువాత బ్రౌను కుటుంబం ఇంగ్లండు వెళ్ళిపోయింది. తండ్రి ఇచ్చిన స్ఫూర్తితో సీపీ బ్రౌన్ గ్రీక్, లాటిన్, పారశీ, సంస్కృత భాషల్లో ఆరితేరాడు, బ్రౌను అక్కడే హిందూస్థానీ భాష నేర్చుకున్నాడు. తరువాత 1817 ఆగష్టు 4 న మద్రాసులో ఈస్ట్ ఇండియా కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా మద్రాసులో కోదండరామ పంతులు వద్ద తెలుగులో ప్రాథమిక జ్ఞానాన్ని సంపాదించాడు. 1820 ఆగస్టులో కడపలో డిప్యూటీ కలెక్టరుగా చేరాడు. ఉద్యోగరీత్యా అనేక ప్రాంతాల్లో పని చేసినపుడు తెలుగులో మాట్లాడడం తప్పనిసరి అయింది. అయితే తెలుగు నేర్చుకోడానికి సులభమైన, శాస్త్రీయమైన విధానం లేక పోవడం వలన, పండితులు తమ తమ స్వంత పద్ధతులలో బోధిస్తూ ఉండేవారు. తెలుగేతరులకు ఈ విధంగా తెలుగు నేర్చుకోవడం ఇబ్బందిగా ఉండేది. భాష నేర్చుకోవడం లోని ఇబ్బంది, బ్రౌనును తెలుగు భాషా పరిశోధనకై పురికొల్పింది. ప్రాచీన తెలుగు కావ్యాలను వెలికితీసి, ప్రజలందరికీ అర్థమయ్యేలా పరిష్కరించి, ప్రచురించడం, భాషకు ఓ వ్యాకరణం, ఓ నిఘంటువు, ఏర్పడడానికి దారితీసింది. మచిలీపట్నం, గుంటూరు, చిత్తూరు, తిరునెల్వేలి మొదలైన చోట్ల పనిచేసి, 1826లో మళ్ళీ కడపకు తిరిగి వచ్చి అక్కడే స్థిర నివాస మేర్పరచు కొన్నాడు. కడపలోను, మచిలీపట్నంలోను కూడా పాఠశాలలు పెట్టి ఉచితంగా చదువు చెప్పించాడు. విద్యార్థులకు ఉచితంగా భోజన వసతి కూడా కల్పించాడు. 1834లో ఉద్యోగం నుండి



తొలగించడంతో ఇంగ్లండు వెళ్ళిపోయి, తిరిగి 1837లో కంపెనీలో పర్షియను అనువాదకుడిగా భారత దేశానికి వచ్చాడు. 1827 నాటికే, బ్రౌన్ 'ఆంధ్ర గీర్వాణ ఛందము' అనే పుస్తకం రాసినప్పటికీ, ఆయనకి మంచి గుర్తింపు తెచ్చిన పుస్తకం 1829 నాటి 'వేమన శతకం'. అప్పటికి బ్రౌన్ అయిదేళ్లుగా వేమన సాహిత్యాన్ని అధ్యయనం చేస్తూ ఉన్నారు. ఇందులో దాదాపు 700 పద్యాలకు ఆంగ్లాను వాదాలతో పాటు విస్తృతమయిన పదకోశం కూడా సమకూర్చారు. మరో పదేళ్ల తర్వాత, 1164 పద్యాల వరకు విస్తరింపచేసి, తిరిగి 'వేమన శతకం' అచ్చువేశాడు. పదవీ విరమణ తరువాత 1854లో లండన్‌లో స్థిరపడి, 1865లో లండన్ యూనివర్సిటీలో తెలుగు ప్రొఫెసరుగా నియమితుడైనాడు.బ్రౌన్ కొలువులో తొలి తెలుగు కథకుడు తాతాచారి అనే పేరుతో ప్రాచుర్యం పొందిన నేలటూరు వేంకటాచలం. తాతాచారి చెప్పిన కథలను విన్న సి. పి. బ్రౌన్ అందులోంచి 24 కథలను, దానితోపాటు శ్రీకృష్ణమాచారి చెప్పిన రెండు కథలను కలిపి 1855లో పుస్తకంగా ముద్రించారు. 1916లో 'తాతాచారి కథలు ' గిడుగు వేంకట అప్పారావు సంపాదకత్వంలో ద్వితీయ ముద్రణ పొందాయి. 1951లో వావిళ్ల వారి తృతీయ ముద్రణ, 1974లో బంగోరె సంపాదకుడిగా చతుర్థ ముద్రణ పొందాయి. 1848లో చెన్నపట్నం వెళ్లి బ్రౌను కొలువులో ఏడేళ్లు పల్నాటి వీర చరితం, వసు చరిత్ర మొదలైన గ్రంథాల పరిష్కార కృషిలో ఆయనకు సాయపడ్డారు. తాతాచార్యులు కావ్య తర్క వ్యాకరణముల యందు ప్రవీణత గలవాడు. తాతాచారి కథలు నీతి బోధకాలే కాక, ఆనాటి సామాజిక స్థితికి దర్పణంగాను ఉన్నాయి. అందులోని శైలి శుద్ధ వ్యావహారికం అయిన కారణంగా పండిత శైలికి దూరంగా ఉందనే బ్రౌన్ ప్రశంసకు యోగ్యమైంది. బ్రౌన్ వేమన పద్యాలను వెలికితీసి ప్రచురించాడు. 1829లో 693 పద్యాలు, 1839లో 1164 పద్యాలు ప్రచురించాడు. 1841లో "నలచరిత్ర"ను ప్రచురించాడు."ఆంధ్ర మహాభారతము", "శ్రీమద్భాగవతము" లను ప్రచురించాడు. తెలుగు నేర్చుకునే ఆంగ్లేయుల కొరకు వాచకాలు, వ్యాకరణ గ్రంథాలు రాసాడు. 1840లో వ్యాకరణాన్ని ప్రచురించాడు. లండన్‌లోని "ఇండియాహౌస్ లైబ్రరీ"లో పడి ఉన్న 2106 దక్షిణభారత భాషల గ్రంథాలను మద్రాసు తెప్పించాడు. "హరిశ్చంద్రుని కష్టాలు" గౌరన మంత్రిచే వ్యాఖ్యానం వ్రాయించి 1842లో ప్రచురించాడు. 1844లో "వసుచరిత్ర"', 1851లో "మనుచరిత్ర" ప్రచురించాడు. జూలూరి అప్పయ్య శాస్త్రి చేత వీటికి వ్యాఖ్యానాలు రాయించాడు. 1852లో "పలనాటి వీరచరిత్ర" ప్రచురించాడు. పందొమ్మిదో శతాబ్ది తొలి చివర్లో తాను తెలుగు సాహిత్యంలో కృషి మొదలుపెట్టే నాటికి నెలకొని వుండిన స్థితిగతులను గురించి బ్రౌన్ స్ఫుటమయిన మాటల్లో అభివర్ణించాడు. 'అప్పటికి తెలుగు సాహిత్యం కొనప్రాణంతో కొట్టుకులా డుతోంది. 1825 నాటికి ప్రమిదలో దీపం కొడిగట్టి పోతోంది. తెలుగు సాహిత్యం దాదాపు అంతరించి పోతూ ఉండడం నా కళ్లబడింది. నేను 30 ఏళ్లు కృషి చేసి, దాన్ని పునఃప్రతిష్ట చేశాన'న్నాడు బ్రౌన్. తెలుగు భాషాభివృద్ధికి ఇతోధిక సేవలు అందించి, మరచిపోలేని కృషి సల్పిన బ్రౌన్ 1884 డిసెంబర్ 12 న తన స్వగృహము 22 కిల్డారే గార్డెన్స్, వెస్ట్‌బార్న్ గ్రోవ్, లండన్లో అవివాహితుని గానే బ్రౌన్ మరణించాడు. ఆయనను కెన్సెల్ గ్రీన్ శ్మశానంలో సమాధి చేశారు.

# ప్రజారోగ్య భద్రతే ప్రపంచ శాంతి మూలం

పౌర సమాజ శ్రేయస్సు, స్థిర జీవనం, ఉత్పాదకత, సంపాదనకు ఒక గౌరవప్రదమైన జీవనోపాధి లాంటి అంశాలపై వ్యక్తిగత, కుటుంబ ఆరోగ్యాలు ఆధారపడి ఉన్నాయి. ఐరాస గుర్తించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు–2030 సాధనకు ఆరోగ్యకర ప్రపంచ జనాభా అత్యవసరం. గత రెండు దశాబ్దాలుగా కుటుంబాల వైద్య ఆరోగ్య ఖర్చులు విపరీతంగా పెరగడం గమనిస్తున్నాం. ప్రపంచ జనాభాలో 2 బిలియన్ల ప్రజలు వైద్య ఖర్చులతో నలిగి పోతున్నారని, అనారోగ్య కారణాలతో 1.3 బిలియన్ల ప్రజలు ఆర్థికంగా చితికిపోయి నిరు పేదలుగా మారి పోతున్నారని గణాంకాలు వివరిస్తున్నాయి. ముఖ్యంగా తల్లులు, పిల్లల ఆరోగ్య సమస్యలు కుటుంబాల ఆర్థిక స్థితిని దిగజార్చడం, రోగ నిర్ధారణతో పాటు వైద్య ఖర్చులు భరించలేక కొన్ని సందర్భాల్లో ప్రాణాలు సహితం కోల్పోవడం కనిపిస్తున్నది. నేడు ఉచిత పథకాలకు బదులుగా ఉచిత విద్య, వైద్యం కల్పించాలని పౌరులు ప్రభుత్వాలను కోరుకుంటున్నారు. అలాంటి వసతులు కల్పించిన ప్రభుత్వాలు ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నాయి. వైద్య ఆరోగ్య అభద్రత కారణంగా ప్రపంచ మానవాళి ఆర్థిక స్థితిగతులు తీవ్రంగా ప్రభావితం కావడాన్ని గమనించిన ఐరాసతో కూడిన అంతర్జాతీయ సమాజం ఈ ప్రధాన విషయం పట్ల అవగాహన కల్పించటానికి ప్రతి ఏట 12 డిసెంబర్ రోజున "సార్వత్రిక ఆరోగ్య భద్రత దినం (యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే)" పాటించుట 2006 నుంచి ఆనవాయితీగా మారింది. సార్వత్రిక ఆరోగ్య భద్రత దినం–2025 ఇతివృత్తంగా "భరించలేని వైద్య ఖర్చులతో పెరుగుతున్న అనారోగ్య విసుగు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం కొనసాగుతున్నది. సార్వత్రిక ఆరోగ్య భద్రతలో భాగంగా నాణ్యమైన అత్యవసర వైద్య సదుపాయాల కల్పన, దీర్ఘకాలిక ఆరోగ్య భద్రత కల్పన, ఔషధాల అందుబాటు, సకాలంలో టీకాలను వేయించడం లాంటి సదుపాయాలను ప్రపంచ జనాభా ముంగిట ఉచితంగా నిలపాలి. పేదరికం, పోషకాహార లోపాలతో ఆరోగ్య సమస్యలు నేరుగా సంబంధాలను కలిగి ఉంటాయని, ఈ ప్రాథమిక సమస్యలకు సమాధానాలను వెతకడం మన కనీస ధర్మమని ప్రభుత్వాలు తెలుసుకోవాలి. సార్వత్రిక ఆరోగ్య అభద్రతకు కారణాలుగా అరకొర వైద్య సిబ్బంది, వైద్య వసతుల లేమి, వైద్య ఆరోగ్య శాఖల్లో నిధుల కొరత, విపరీతంగా పెరుగుతున్న ప్రైవేట్ ఆసుపత్రులు, ప్రభుత్వ పని తీరు నిరాశాజనకంగా ఉండడం, ప్రైవేట్ ఆసుపత్రుల అనైతిక పోకడలు లాంటివి పేర్కొనబడ్డాయి. 2015లో ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే



వివరాల ప్రకారం 38 శాతం ప్రపంచ జనాభాకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలతో పాటు సురక్షిత నీటి వనరులు అందుబాటులో లేవని, 35 శాతం జనాభా తమ చేతులను శుభ్రంగా కడుక్కోవడానికి అవసరమైన సబ్బు లాంటి పదార్థాలు లేవని తెలుస్తున్నది. ఇలాంటి దయనీయ దుస్థితిలో అంటు వ్యాధులు కమ్ముకోవడం, అనారోగ్యాలు ముసురుకోవడం జరుగుతుంది. నేటి అభాగ్య పేదరిక ప్రపంచ జనాభాకు ఆరోగ్య భద్రత కల్పించడం ప్రభుత్వాల కనీస బాధ్యత. సార్వత్రిక ఆరోగ్య భద్రత కల్పనకు ప్రభుత్వాలు రోగ నిర్ధారణ కేంద్రాలు, వైద్య ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పి నిరు పేదల వైద్య ఖర్చులను తగ్గించడంతో ద్వారా పేదరికం కూడా తగ్గిపోవడం, ఆర్థికంగా బలోపేతం కావడం, కుటుంబంలో సంతోషాల జల్లులు కురవడం, మొత్తంగా ప్రపంచ శాంతి నెలకొనడం ఫలిస్తుంది. అందరికీ సమానంగా వైద్య ఆరోగ్య వసతులు కల్పించిన సమాజంలో సార్వత్రిక ఆరోగ్య భద్రత సుసంపన్నం అవుతుంది. వ్యక్తిగత, కుటుంబ వైద్య ఆరోగ్య ఖర్చులను తగ్గించినా సమాజంలో పేదరిక నిర్మూలన వేగం పుంజుకుంటుంది. ప్రపంచవ్యాప్తంగా నలు మూలల వైద్య సదుపాయాలు, అవసరమైన వైద్య సిబ్బంది నియామకాలు, ఔషధాల అందుబాటు, చవకైన ఆరోగ్య భీమా అవకాశాలు లాంటి సకారాత్మక చర్యలు తీసుకున్న సమాజంలో ప్రజారోగ్య భద్రత వర్ధిల్లుతుందని గమనించాలి. ఆరోగ్యకర కుటుంబాల నెలవుగా ప్రపంచం మారాలి. ఆసుపత్రులు అందుబాటులో ఉండాలి. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉండడానికి ప్రతి ఒక్కరు కనీస పరిశుభ్రతను పాటించాలి.

## ప్రజాసేవకై మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి..

**చిన్న ఘనపూర్ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి చందాపురం జ్యోతి**



**కొల్చారం,డిసెంబర్11(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన చందాపురం జ్యోతి నరేందర్ రెడ్డి ఘనపూర్ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా గ్రామ ప్రజల సహకారంతో పోటీ చేస్తున్నానని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గ్రామ ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి తోడ్పాటు చేస్తానని ఆమె తెలిపారు.అలాగే గతంలో మా మామ మాజీ ఉపసర్పంచ్ చందాపురం బాల్ రెడ్డి చేసిన సేవలు గ్రామ ప్రజలకు అందరికి తెలుసు అని అమె అన్నారు.తప్పకుండా గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె అన్నారు.

## సిరిసిల్ల జిల్లాలో మొదటి ఫేజ్ పోలింగ్ శాతం 79.57

**మొత్తం 1,11,148 ఓట్లలో పోలైన ఓట్లు 88,442**

**రాజన్న సిరిసిల్ల :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికల పోలింగ్ 79.57 శాతం నమోదు అయింది చందుర్తి, కోనరావుపేట, రుద్రంగి, వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్ మండలాల్లో గురువారం పోలింగ్ నిర్వహించారు. ఐదు మండలాల్లో కలిపి మొత్తం 1,11,148 ఓట్లు ఉండగా, 88,442 పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 79.57 శాతం పోలింగ్ నమోదు అయింది.మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం.....వేములవాడ రూరల్ మండలంలో మొత్తం ఓటర్లు 18,825 మంది ఉండగా, 15,525మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 82.47 శాతం నమోదు అయింది.కోనరావుపేట మండలంలో మొత్తం ఓటర్లు 34,641 మంది ఉండగా, 28,420 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 82.04 శాతం నమోదు అయింది. చందుర్తి మండలంలో మొత్తం ఓటర్లు 28,094 మంది ఉండగా, 21,823 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.68శాతం నమోదు అయింది.వేములవాడ అర్బన్ మండలంలో మొత్తం ఓటర్లు 18,492మంది ఉండగా, 14,687 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 79.42 శాతం నమోదు అయింది.రుద్రంగి మండలంలో మొత్తం ఓటర్లు 11,096 మంది ఉండగా, 7,987 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు 71.98 శాతం నమోదు అయిందని అధికారులు తెలిపారు

## 2 నిమిషాల పాటు దంతాలను బ్రష్‌తో తోమాలి

**సాఫ్ట్ బ్రిజిల్స్ ఉన్న టూత్ బ్రష్‌లను మాత్రమే వాడాలి**

**హైదరాబాద్ :** అందమైన దంతాల వరుస కావాలన్నా.. దంతాలు మిల మిలలాడుతూ మెరవాలన్నా.. ఎవరైనా ఏం చేయాలి? దంతాలను సరిగ్గా తోమాలి. శుభ్రం చేసుకోవాలి. అంతే..! కానీ ప్రపంచ వ్యాప్తంగా దాదాపు అధిక శాతం మంది దంతాలను సరిగ్గా తోమడం లేదట. నిత్యం రెండు సార్లు దంతధావనం చేయాలని డెంటిస్టులు చెబుతున్నా, కనీసం ఒక్కసారి తోమినప్పుడు కూడా దంతాలను ఎవరూ సరిగ్గా శుభ్రం చేసుకోవడం లేదట. దీని వల్ల అనేక దంత సమస్యల బారిన పడాల్సి వస్తుందని వారు అంటున్నారు. ఈ క్రమంలో దంత సంరక్షణ కోసం ఉపయోగించే టూత్‌బ్రష్ పట్ల కూడా కొన్ని విషయాలు తప్పనిసరిగా తెలుసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

సాఫ్ట్ బ్రిజిల్స్ ఉన్న టూత్ బ్రష్‌లను మాత్రమే వాడాలి

సాఫ్ట్ బ్రిజిల్స్ ఉన్న టూత్ బ్రష్‌లను మాత్రమే వాడాలి సాఫ్ట్ బ్రిజిల్స్ ఉన్న టూత్ బ్రష్‌లను మాత్రమే వాడాలి. ఎందుకంటే హార్డ్ బ్రిజిల్స్ దంతాలకు, చిగుళ్లకు హాని కలిగిస్తాయి. కాబట్టి సాఫ్ట్, అల్ట్రా సాఫ్ట్ అని రాసి ఉన్న టూత్‌బ్రష్‌లను మాత్రమే వాడాలి. కనీసం 3, 4 నెలలకోసారి అయినా టూత్ బ్రష్‌లను మార్చాలి. లేదంటే వాటిలో బాక్టీరియా పెరిగిపోయి అవి నేరుగా మన జీర్ణాశయంలోకి వెళ్లి ఇతర అనారోగ్య సమస్యలను కలిగిస్తాయి. అయితే ఫ్లూ జ్వరం, దగ్గు, జలుబు వంటివి వచ్చినప్పుడు కూడా టూత్‌బ్రష్‌లను మార్చాలి. ఎందుకంటే అవి తగ్గాక కూడా బాక్టీరియా ఆ బ్రష్‌లలో అలాగే ఉంటుంది. దీంతో మళ్లీ మనకు ఆ అనారోగ్యాలు కలిగేందుకు అవకాశం ఉంటుంది. చాలా మందికి టూత్‌బ్రష్‌లను బాత్‌రూంలలో పెట్టడం అలవాటు. అయితే ఆ అలవాటును ఇప్పుడైనా మానండి. ఎందుకంటే బాత్‌రూంలలో ఉండే హానికరమైన బాక్టీరియా మన టూత్‌బ్రష్‌ల పైకి సులభంగా చేరుతుంది. దీని వల్ల కూడా మన ఆరోగ్యం చెడిపోయేందుకు అవకాశం ఉంటుంది. కాబట్టి వాష్‌రూంలలో టూత్‌బ్రష్‌లను ఉంచకూడదు.

**ఇతరుల టూత్ బ్రష్‌లతో కలిపి ఉంచకూడదు**

ఒకే బాక్స్‌లో అన్ని టూత్‌బ్రష్‌లను కూడా ఉంచకూడదు. లేదంటే ఇతరుల బ్రష్‌లలో ఉండే బాక్టీరియా మన బ్రష్‌లపై కూడా చేరేందుకు అవకాశం ఉంటుంది. మన నోట్లో ఎల్లప్పుడూ 200 నుంచి 500 రకాల బాక్టీరియా నివాసం ఉంటుందట. దీన్ని నివారించాలంటే రోజుకి కనీసం 2 సార్లు, ప్రతి సారి 2 నిమిషాల పాటు దంతాలను తోముకోవాలట. అలా తోముకోకపోతే బాక్టీరియా మొత్తం అలాగే ఉండి నోటి దుర్వాసన, దంత క్షయం వంటి సమస్యలు వస్తాయి. టూత్‌బ్రష్‌పై ఎలాంటి క్యాప్ ఉంచకూడదు. దీని వల్ల బ్రిజిల్స్‌పై బాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది మన దంతాలకు సమస్యలను కలగజేస్తుంది. ఇక ఓ సంస్థ చేపట్టిన సర్వే ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజల్లో అధిక శాతం మంది నిత్యం 45 నుంచి 70 సెకండ్లలోపే దంతాలను తోమడం ముగించేస్తారని తేలింది. కానీ తప్పనిసరిగా 2 నిమిషాల పాటు దంతాలను తోమాల్సిందేనని దంత వైద్యులు చెబుతున్నారు

## తొలి విడత పంచాయతీ ఎన్నికలలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ హవా

**హైదరాబాద్ :** తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొంది తొలి స్థానంలో ఉంది. కాంగ్రెస్ ఇప్పటి వరకు 662, స్థానాలలో గెలుపొందగా బిఆర్ఎస్ 259 , బిజెపి 51 , ఇతరులు152 స్థానాలలో విజయం సాధించారు. వార్డు మెంబర్లలో కాంగ్రెస్ 11230 స్థానాలలో గెలుపొందగా బిఆర్ఎస్ 5000, బిజెపి 2000, ఇతరలు 7500 స్థానాలలో విజయ దుందుభి మోగించారు. కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. ఇతరుల స్థానాలలో గెలిచిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.

## దుబాయి నుంచి కోమా పేషెంట్‌ను తెప్పించండి

**దుబాయిలో కోమాలో జగిత్యాల జిల్లావాసి**

**స్పందించిన రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై విభాగం**

**నిమ్స్ లో వైద్య చికిత్సకు జి. చిన్నారెడ్డి హామీ**

**జగిత్యాల :** దుబాయిలో కోమాలో ఉన్న తన భర్త ఆరెల్లి గంగరాజంను ఇండియాకు తెప్పించాలని జగిత్యాల జిల్లా, జగిత్యాల రూరల్ మండలం పొలాసకు చెందిన రాజవ్వ ఇటీవల హైదరాబాద్ బేగంపేట ప్రజా భవన్ లో 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట దరఖాస్తు చేశారు. గుండె సంబంధిత ఆరోగ్య సమస్యతో అకస్మాతుగా అపస్మారక స్థితిలోకి జారిన గంగరాజం (64) నవంబర్ 12 నుంచి దుబాయి అల్–గెసిస్ లోని ఆస్టర్ హాస్పిటల్ లో కోమాలో ఉన్నాడు. వెంటనే స్పందించిన తెలంగాణ ప్రభుత్వ జిఏడి ఎన్నారై విభాగం దుబాయి లోని ఇండియన్ కాన్సులేట్ తో సంప్రదింపులు జరిపింది. తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి సహకారంతో, పేషెంట్ కుటుంబ సభ్యులు సీఎం ప్రజావాణి ఇంచార్జి, తెలంగాణ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డా. జి. చిన్నారెడ్డిని కలిశారు. పేషెంట్ దుబాయి నుంచి హైదరాబాద్ చేరుకున్న తర్వాత నిమ్స్ హాస్పిటల్ లో వైద్యం అందించాలని అయన సంబంధిత అధికారులను ఆదేశించారు.

# పాలకూడిగా కాదు.. మీ ఇంటి సేవకుడిగా చేస్తా

పదవి కోసం రాలేదు..మన ఊరి ప్రగతి కోసం వచ్చాను

గెలిస్తే సర్పంచ్ అవుతా..కానీ ఎప్పటికీ మీ మనిషిగానే ఉంటా

నా బలం మీ నమ్మకం-నా లక్ష్యం మన ఊరి అభివృద్ధి..అధికారం చలాయించడానికి కాదు

ఆప్యాయంగా ఆదుకోవడానికి మీ ముందుకు వస్తున్నా..

భీమారం సర్పంచ్ అభ్యర్థి ఉష్కమల్ల విజయలక్ష్మి-పున్నంచంద్





**చెన్నూర్,డిసెంబర్11(సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా భీమారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నం చంద్ గ్రామంలో ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఉష్కమల్ల విజయలక్ష్మి మాట్లాడుతూ. ప్రజాసేవే లక్ష్యం అన్నారు.గ్రామ అభివృద్ధి కోసం వచ్చానని,ఎటువంటి స్వార్థం లేకుండా సేవ చేస్తామని అన్నారు.గ్రామ పాలన అధికారిగా కాకుండా ప్రజలకు సేవకుడిగా సేవ చేస్తా అని అన్నారు.గ్రామ అభివృద్ధి కోసం ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటానని,గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. యువకుల అభివృద్ధి కోసం తోడ్పడతానని,ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తానని,ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్న యువతకు తన వంతు కృషిగా మంచి డిజిటల్ లైబ్రరీ తో పాటు అవకాశాలు వచ్చే విధంగా కృషి చేస్తానని వెల్లడించారు.భీమారం బస్టాండ్లో అవసరం మేరకు మరుగుదొడ్డి సౌకర్యం కల్పిస్తామని అన్నారు.రోడ్డు రవాణా సౌకర్యం పటిష్టం చేస్తామన్నారు.భీమారం గ్రామానికి సరిపడా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఉచిత నీరు అందిస్తామని తెలిపారు.తనను ఒక్కసారి దీవించి తమ ఉంగరం గుర్తుకే ఓటు వేయాలని ప్రచారంలో పాల్గొన్నారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన జనరల్ అబ్జర్వర్



**నారాయణపేటజిల్లాప్రతినిధి,డిసెంబర్11(సూర్యరేఖ)**నారాయణపేట జిల్లాలో తొలి విడత ఎన్నికల పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతాలక్ష్మి పరిశీలించారు. మద్దూరు మండలంలోని పెదిరిపాడు,చెన్నారెడ్డిపల్లి,కొత్తపల్లి మండల కేంద్రం,కొత్తపల్లి తండాలోని పోలింగ్ కేంద్రాలను ఆమె సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు.ఇంత వరకు ఎంత పోలింగ్ నమోదు అయిందని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## పోలింగ్ జరిగే మండలాల్లో స్థానిక సెలవు..




**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్11 (సూర్యరేఖ)**గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో విడతల వారీగా ఎన్నికలు జరిగే ఆయా మండలాల్లో పోలింగ్ రోజున,పోలింగ్ ముందు రోజున విద్యాసంస్థలకు స్థానిక సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నారాయణ పేటజిల్లాలో రెండో విడతలో ఎన్నికలు జరిగే నారాయణపేట దామరగిద్ద, ధన్వాడ,మరికల్ మండలాల్లో పోలింగ్ జరిగే ఈనెల14న ఆదివారం ముందు రోజు13న రెండవ శనివారం సాధారణ సెలవులు ఉంటాయని పేర్కొ న్నారు. మూడవ విడతలో ఎన్నికలు జరిగే మక్తల్, మాగనురు కృష్ణా,నర్వ,ఊట్కూరు మండలాల్లో పోలింగ్ రోజు ఈ నెల 17వ తేదీన,ముందు రోజు16వ తేదీన అన్ని విద్యాసంస్థలకు సెలవులు ఉంటా యని కలెక్టర్ పేర్కొన్నారు.సెలవులను వినియోగించుకొని ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఆమె సూచించారు.

# 10వ తరగతి ఎగ్జామినేషన్ టైం టేబుల్ పై ఖండిస్తున్న పిడిఎస్ యు



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్11 (సూర్యరేఖ)**10వ తరగతి ఎగ్జామినేషన్ టైం టేబుల్ ను మార్చాలని నారాయణపేట జిల్లాకేంద్రంలో స్థానిక డిఈఓ కార్యాలయంలో విద్యశాఖ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.దీని సందర్భంగా పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న10వ తరగతి ఎగ్జామినేషన్ టైం టేబుల్ లో దాదాపు నెల రోజులకు పైగా ఎగ్జామ్ కొనసాగే విధంగా టైం టేబుల్ రూపొందించడం సరైనది కాదని అన్నారు. దీనివల్ల విద్యార్థులకు నష్టమే కలుగజేస్తుంది తప్ప,ఉపయోగం లేదని అన్నారు. ఎందుకంటే విద్యార్థులకు నిర్వహిస్తున్న ఎగ్జామ్స్ పేపర్స్ ను లీక్ చేసే పరిస్థితి రావచ్చని భావించారు.దీనివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అన్యాయని కి గురి అయ్యే పరిస్థితి ఏర్పడవచ్చని అన్నారు.ఇప్పటికే ప్రభుత్వ పాఠశాల లలో సరైన వసతులు లేకపోవడం వల్ల విద్యార్థులు విద్యను అభ్యసించడానికి వెనుకబడి పోతుంది అని అన్నారు. కాబట్టి దాన్ని వెంటనే మార్చాలన్ని అన్నారు.ఒక వేళ లేని పక్షంలో పిడిఎస్ యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి నిరసనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రాజు జిల్లా కమిటీ సభ్యులు సురేష్, మహిపాల్,తో పాటు నాయకులు శంకర్,కార్తీక్, శివ పాల్గొన్నారు.

## ఆశతో కాదు ఆశయంతో వస్తున్న ఆశీర్వదించండి..

కత్తెర గుర్తుకు ఓటేస్తేనే అభివృద్ధి సాధ్యం..

గ్రామ సర్పంచ్ అభ్యర్థి చిమ్మనమైన శైలజ శ్రీనివాస్



**నిజాంపేట,డిసెంబర్11(సూర్యారేఖ)** పరిపాలన విభాగంలో పనిచేసిన అనుభవం ఉండి తన గ్రామాన్ని కూడా ఏ విధంగా పరిపాలించుకోవాలో అన్ని తెలిసిన నాయకురాలు చదువుకున్న విద్యావంతుడిగా ముందుకు వస్తున్నా బచ్చురాజుపల్లి గ్రామ వాస్తవ్యులు చిమ్మనమైన శైలజ శ్రీనివాస్,లను ఆశీర్వదించాలని ఆమె గ్రామ ప్రజలను కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చిన్ననాటి నుండి రాజకీయంలో అంచలంచలుగా ఎదుగుతూ గ్రామంలో అందరితో కలివిడిగా ఉంటూ ప్రజల సమస్యలకు నిరంతరం కృషి చేస్తూ తనదైన శైలిలో ప్రచారంతో దూసుకెళ్తున్నారు.గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు బీటీ రోడ్డు,ఆర్టీసీ బస్సు,ఫిల్టర్ వాటర్ ప్లాంట్,గ్రంథాలయం,సెంట్రల్ స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేస్తామని,గ్రామంలో గ్రామ అభివృద్ధి జరగాలంటే తప్పకుండా కత్తెర గుర్తుకు ఓటు వెయ్యాలన్నారు. ఈనెల 14న జరిగే పోలింగ్ లో కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు.

# ఎలక్షన్ సరళి,పోలీసు బందో బస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లాఎస్పీ డాక్టర్ వినీత్

జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన తొలివిడత సర్పంచ్ ఎన్నికలు..

ఎన్నికలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందికి ఆదేశాలు..





**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్11 (సూర్యరేఖ)** నారాయణపేటజిల్లా పరిధిలో జరుగుతున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మద్దూరు కొత్తపల్లి గుండుమల్లు,కోస్గి మండలాలలో దొరే పల్లి గుండుమల్,సజ్జఖన్ పేట్,ముశ్రీఫా,బోగారం తదితర పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సరళి పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ స్వయంగా పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అంతరాయం లేకుండా శాంతియుత వాతావరణం సర్పంచ్ ఎన్నికలు కొన సాగేలా చూడాలని అలాగే పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు సెన్సిటివ్,హైపర్ సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఓటు వేయడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని,క్యూలైన్ లో ఉండేలా చూడాలని ఆయన తెలిపారు.ఎన్నికలు పూర్తయ్యే వరకు పోలీస్ విభాగం హైఅలర్ట్లో కొనసాగాలని, శాంతి భద్రతలను కాపాడడంలో ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యతగా ఉండాలని తెలిపారు. నాల్గుమండలాలలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు.

# రెండో విడత పోలింగ్ జరిగే మండలాల్లో ప్రచారకార్యక్రమాలు నిషేధం



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్11(సూర్యరేఖ)**జిల్లాలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే నారాయణపేట,దామరగిద్ధ,ధన్వాడ,మరికల్ మండలాల పరిధిలో ఈనెల12 సాయంత్రం 5గంటల వరకే ఎన్నికల ప్రచారం ముగించాలని ఆ రోజు సాయంత్రం 5 గంటల తర్వాత నుంచి ప్రచార కార్యక్రమాలు నిషేధం అని జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ సిక్తాపట్నాయక్ స్పష్టం చేశారు. రెండో విడత పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ జిల్లాలో ఈ నెల14న ఆయా మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనుందని ఆమె తెలిపారు.ఈ నెల12వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాపై నిషేధం అమలులోకి వస్తుందని ఎన్నికలు ముగిసేంత వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని ఆమె తెలిపారు.44గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో పై మండలాలలో ఎవరు బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. ఎఫ్.ఎస్.టి,ఎస్.ఎస్.టి, ఎం.సి.సి బృందాలు పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని,కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు.కాగా,ఈ నెల 12వ తేదీ శుక్రవారం సాయంత్రం 5.00గంటల నుండి ఎన్నికలు ముగిసే వరకుపై మండలాల్లో మద్యం షాపులను,కల్లు దుకాణాలను మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# కాలనీలలో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టి రోడ్లపై చెత్త నిలువ ఉండకుండా చూడాలి

**రామ్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ**



**ఉప్పల్,డిసెంబర్11(సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ రామ్ రెడ్డినగర్ లో రోడ్లను అన్యృత్యం పరిశుభ్రంగా ఉంచాలని,రోడ్లపై చెత్త నిలువ ఉంచకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని రామ్ రెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఈ.సత్యనారాయణగౌడ్ పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు.గురువారం జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులతో పారిశుద్ధ్య సమస్యలపై అధ్యక్షుడు కమిటీ ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. రాంరెడ్డినగర్ లో స్ట్రీట్ నెంబర్-1 నుండి 10 వరకు ప్రతి గల్లి రోడ్లు రోజు వూడ్చి శుభ్రపరచాలని,రోడ్లకి ఇరువైపులా చెత్తను ఎక్కడ కుడా నిల్వా ఉంచారదని పారిశుద్ధ్య కార్మికులకు ఎస్ఎఫ్ఐకి సూచించారు. రామ్ రెడ్డి నగర్ కాలనీవాసులు తమ సమస్యలను వెల్ఫేర్ అసోసియేషన్ గ్రూపులో పెట్టాలని విజ్ఞప్తి చేశారు.కాలనీలోని సమస్యలకు సంబంధించిన ఫోటోలను కూడా గ్రూపులో పెట్టాలని అధ్యక్షులు సూచించారు.వెల్ఫేర్ అసోసియేషన్ గ్రూపులో అసోసియేషన్ సభ్యులు సూచించే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అధ్యక్షులు సత్యనారాయణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు జి.వెంకట్ సాయి పి.శ్రీనివాస్, బి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో రూ.35 లక్షలతో నిర్మించే నూతన రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






**ఉప్పల్,డిసెంబర్11(సూర్యరేఖ)**నాచారం డివిజన్లో రూ.35 లక్షలతో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్,తో కలిసి ప్రారంభించారు. ఈఎస్ఐ హాస్పిటల్ ఎదురుగా రవీంద్రనగర్ లో చాలా కాలంగా చిన్న వర్షం వచ్చిన రోడ్డు పూర్తిగా జలమయం అవుతుండడంతో సమస్య పరిష్కరించడానికి రూ.25లక్షల నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి,రూ.10లక్షలతో శ్రీ రాఘవేంద్రనగర్ కాలనీ ఎంట్రన్స్ లో సుమారు 100 మీటర్ల మేర రోడ్డు పూర్తిగా గుంతల మయం అవ్వడంతో కొత్త సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,స్థానిక శాంతి సాయిజెన్ శేఖర్,తో కలిసి పనులు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ బాలకృష్ణ,వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, నాచారం డివిజన్ బారాస నాయకులు,కార్యకర్తలు శ్రీరాఘవేంద్ర నగర్ కాలనీవాసులు,కాంక్రీట్ పలాజోవాసులు రవీంద్ర నగర్ కాలనీవెల్ఫేర్ అసోసియేషన్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల అభివృద్ధి

**బీఆర్ఎస్ పదేళ్లలో చేయని అభివృద్ధి రెండేళ్లలో చేసి చూపించాం..**

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించండి అభివృద్ధికి పట్టం కడతాం..**

**ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు..**







**నిజాంపేట,డిసెంబర్11(సూర్యారేఖ)** గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించినట్లయితే గ్రామపంచాయతీలను మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండలంలోని నస్కల్, కాసింపూర్,నార్లపూర్,గ్రామాలలో గురువారం ఎన్నికల ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలుపొందించాలని ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.కెసిఆర్ కుటుంబం దోచుకోవడం దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారే కానీ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లలోనే రేవంత్ రెడ్డి హయాంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఎమ్మెల్యే గెలిచిన మొట్టమొదటిసారి ఏడుపాయల వనదుర్గా మాత ఆలయానికి అలాగే మెదక్ చర్చికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించి ఏడుపాయలకు 35 వేల కోట్లు రూపాయలను గుడికి అలాగే చర్చి కూడా 200 కోట్లను మంజూరు చేయించిన ఘనత మాది అన్నారు.అలాగే మండలంలో అన్ని గ్రామాలకు వేలకోట్ల రూపాయలతో సిసి రోడ్లకు నిధులు కేటాయించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి విడుదలనే ప్రతిగ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి కట్టిస్తుందన్నారు.రెండవ విడతలో కూడా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నాతి అంజమ్మ లక్ష్మాగౌడ్ లౌద్యరామచందర్ నాయక్,బత్తుల స్వప్న,లను భారీ మెజార్టీతో గెలుపొందించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు.

**-నస్కల్ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కోసం మంత్రితో ఫోన్ మాట్లాడిన మైనంపల్లి..**

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నస్కల్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పర్యటిస్తున్న మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును గ్రామస్తులు గ్రామానికి చాలా రోజుల నుండి బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు గురవుతున్నామని హనుమంతరావుకు తెలుపగా ఆయన వెంటనే స్పందించి రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో ఫోన్ లో మాట్లాడి నస్కల్ చల్మెడ,నందగోకుల్,రాంపూర్,గ్రామాల మీదుగా కొత్త బస్సు ఏర్పాటు చేయాలని మంత్రి కోరగా వెంటనే స్పందించి ఆర్టీసీ డిఎంతో మాట్లాడి త్వరలోనే గ్రామాల మీదుగా బస్సును ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.దీంతో నస్కల్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ మైనంపల్లి హనుమంతరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ దిశెట్టి సిద్ధ రాములు,మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి,లింగం గౌడ్,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,కొమ్మాట బాబు,దేశెట్టి లింగం,మెట్టు వెంకట్,శ్రీనివాస్,రమేష్ రెడ్డి,సుప్రభాతరావు యాదగిరి,జిట్టి మారుతి వంశీ, శ్రీనివాస్ నాయక్ గుమ్మల అజయ్,తదితరులు పాల్గొన్నారు.

## డిలిమిటేషన్ ప్రక్రియ దారుసలాం వేదికగా మజ్లీస్ పార్టీ విడుదల చేసిందా ?.



**నాంపల్లి,హైద్రాబాద్, డిసెంబర్11(సూర్యరేఖ)** ప్రభుత్వం విడుదల చేసిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిలిమిటేషన్ ప్రక్రియను చూస్తుంటే, ఇది రాష్ట్ర ప్రభుత్వ అధికారులు చేసినట్లు అనిపించడం లేదని డిలిమిటేషన్ ప్రక్రియ పూర్తిగా దారుసలాం వేదికగా మజ్లీస్ పార్టీ విడుదల చేసినట్టుగా అనిపిస్తుందని భారతీయ జనత పార్టీ గోల్కొండ జిల్ల ప్రధాన కార్యదర్శులు పడాల అనంత కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావే శంలో పడాల అనంత కృష్ణ మాట్లాడుతూ...విశ్వాసనీయమైన సమాచారం ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి గత జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సమయంలోనే ఎంఐఎం పార్టీతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ సీటును కాంగ్రెస్ పార్టీకి,గ్రేటర్ పీఠాన్ని ఎంఐఎం పార్టీకి ఇస్తామని లోపాయకారిగా ఒప్పందం చేసుకున్నారని తెలుస్తుందని అన్నారు.డిలిమిటేషన్ ప్రక్రియను అధికారికంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారులచే 2025 నాటికి పెరిగిన జనాభా కానీ భౌగోళిక కేంద్రాలను ఆధారంగా చేసుకొని అసెంబ్లీ వారీగా డివిజన్లలో పెరిగిన జనాభా లెక్కలు పరిగణనలోకి తీసుకోకుండా విభజన జరగలేదనే విషయం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు.పూర్తిగా అశాస్త్రీయ పద్ధతిలో రానున్న రోజుల్లో ఒకవర్గం వారిని గ్రేటర్ హైదరాబాద్ నగరం నుండి వెళ్లిపోయే పరిస్థితి తేవాలని ఎంఐఎం పార్టీ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోందని ఆవేదన వ్యక్తం చేసారు.ఎంఐఎం పార్టీ ఆలోచిస్తున్నట్లు ఇది ఎన్నటికీ జరుగదని చరిత్ర చెబుతోందని గుర్తు చేసారు.

## అవకాశం ఇవ్వండి..అభివృద్ధి చేసి చూపిస్తా

**గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎల్ఐసి జీడి తిరుపతిగౌడ్**



**నిజాంపేట,డిసెంబర్ 11 (సూర్య రేఖ)** గ్రామ ప్రజలు ఒక్కసారి అవకాశం కల్పిస్తే గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తానని ఎల్ఐసి జీడి. తిరుపతి గౌడ్ అన్నారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నప్పటినుండి కష్టపడి మంచి చదువు చదువుకొని గ్రాడ్యుయేట్ గా ఉన్న నేను గ్రామానికి సేవ చేసేందుకే వస్తున్నాను గాని, ఆశతో కాదని గ్రామస్తులు నాపై నమ్మకం ఉంచి బంతి గుర్తుకు ఓటు వేసినట్లయితే తప్పకుండా గ్రామంలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతామన్నారు. గతంలో చేసిన అభివృద్ధి కన్నా గ్రామాన్ని మరింత మెరుగు చేసేలా కృషి చేస్తానని తెలిపారు.నిజాంపేట నూతన మండలం ఏర్పాటు కోసం తన వంతు కృషి ఎంతో ఉందన్నారు. అలాగే గ్రామంలో గ్రామస్తులకు మినరల్ వాటర్ ప్యూరిఫైయర్ అందిం చాలనే లక్ష్యంతో బాలవికాస సంస్థ వారితో మాట్లాడి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని ప్రజలకు త్రాగునీరుకు అందించేందుకు ముఖ్యపాత్ర పోషించామని తెలిపారు. గ్రామ సర్పంచ్ గా గ్రామానికి ఏదో చేయాలని ఆశయంతో వస్తున్నాను కానీ ఆశతో కాదన్నారు.గ్రామ ప్రజలు మంచి ఏదో చెడు ఏదో తేల్చుకోవాల్సిన అవసరం. ఎంతైనా ఓటర్ల చేతుల్లో ఉం దని,గ్రామ ఓటర్ మహాశయులు తప్పకుండా మీ అమూల్యమైన ఓటును ఫుట్బాల్ గుర్తుకు వేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## గ్రామస్తులారా ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తా.!

**కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిరంగరాజకిషన్**



**నిజాంపేట,డిసెంబర్11(సూర్యరేఖ)**మండల పరిధిలోని కల్వకుంట కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని గ్రామస్తులు మీ అమూల్యమైన ఓటును రిమోట్ గుర్తుకు వేసినట్లయితే గ్రామాభివృద్ధికి సహకరిస్తామన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత కొన్ని ఏండ్లుగా గ్రామంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు.గ్రామంలో గ్రామాభివృద్ధి జరగాలంటే గ్రామస్తులందరూ తప్పకుండా రిమోట్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో గ్రామంపై సంపాదించుకునేందుకు రావడంలేదని గ్రామం అభివృద్ధి చేసేందుకే గ్రామ సర్పంచ్ బరిలో ఉన్నట్లు ఆయన తెలిపారు. తప్పకుండా రిమోట్ గుర్తుపై ఓటు వేసినట్లయితే స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో గ్రామానికి అహర్నిశలు పనిచేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆశీర్వదిస్తే గ్రామానికి సేవ చేస్తా





**బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి..**

**నిజాంపేట,డిసెంబర్11(సూర్యరేఖ)** నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె) గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ముత్యాల అరుణ మధుసూదన్ రెడ్డి,లు పోటీ చేస్తున్నానని గ్రామస్తులు మీ అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుకు వేసినట్లయితే గ్రామాభివృద్ధికి సహకరిస్తామన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించేందుకు మీ ముందుకు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా వస్తున్నానని నాకు ఈసారి సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం వచ్చినందున గ్రామస్తులందరూ మీ అమూల్యమైన ఓటును బ్యాటు గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల ప్రవీణ్ రెడ్డి కాస రాజేశం,భాస్కర్ గౌడ్,గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనిషి మంతూరు సంజీవరెడ్డి..



**మంతూరు సంజీవరెడ్డి గూడూర్ ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ..**

**నాగల్ గిద్ద,డిసెంబర్ 11 (సూర్యరేఖ)** మండలం పరిధిలోని గూడూరు గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంతురు సంజీవ రెడ్డి ప్రజల మనిషిని పలువురు గ్రామస్తులు పేర్కొంటున్నారు.ఇప్పటివరకు సంజీవరెడ్డి గ్రామంలో ఎవరికీ ఏ సమస్య వచ్చినా ఎప్పటికప్పుడు నేనున్నానంటూ వారికి భరోసనిస్తూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అందరి అభిమానం పొందాడు.దీంతో గ్రామస్తుల మేరకు సర్పంచ్ స్వతంత్రఅభ్యర్థిగా నామినేషన్ వేశాడు.ఈ నెల 17న జరిగే ఎన్నికల్లో విజయం సాధిస్తాడని గ్రామస్తులు అంటున్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం







**దివ్యాంగులు అసాధారణ శక్తివంతులు..**

**సింగరేణి ఏరియా జీఎం రాధాకృష్ణ**

**మందమర్రి డిసెంబర్11(సూర్యరేఖ)** అసాధారణ శక్తివంతులు దివ్యాంగులని,వారిలో దాగి ఉన్న అపార ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడం అవసరమని,సమాజం వారిని పరిమితులుగా చూడకుండా అవకాశాలు కల్పిస్తే,వారు ఏ రంగంలోనైనా రాణిస్తారని సింగరేణి ఏరియా జీఎం ఎన్.రాధాకృష్ణ అన్నారు.అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 3వ తారీఖున మనోవికాస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించగా,అట్టి క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గురువారం స్థానిక మనోవికాస్ పాఠశాలలో నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్.శ్రీవాణి రాధాకృష్ణ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని దివ్యాంగ పిల్లలతో జరుపుకోవడం ఆనందంగా ఉందని ఉందన్నారు. ఎంతో ఓపికతో ఎంతో శ్రమకోర్చి పిల్లలకు చదువు చెప్పడం,కొన్ని పనులలో నేర్పరులుగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు.పాఠశాలలో శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులకు ఆయాలకు పాఠశాలకు సహకరిస్తున్న సింగరేణి ఉద్యోగులకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయపడుతున్న అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలకు ఎలాంటి అవసరాలు ఉన్న తీర్చాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా మనోవికాస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సివి రమణ,డీజీఎం (పర్సనల్) సిహెచ్ అశోక్, సీనియర్ పిఓ శంకర్ మనోవికాస్ ప్రత్యేక పాఠశాల ఇంచార్జ్ టీ.సురేఖ పేరెంట్స్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ టి. రాజలింగు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధం..

**నారాయణ పేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్11 (సూర్యరేఖ)** ఎన్నికల ప్రక్రియ మొత్తం మూడు దశలు పూర్తిగా ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) పూర్తి స్థాయిలో అమల్లోనే ఉంటుందని నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.మొదటి దశలో నారాయణపేట జిల్లా నాలుగు మండలాల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఫలితాలు వచ్చినా గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు భారీ సమావేశాలు,బైక్ ర్యాలీలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎంసిసి పూర్తయ్యే వరకు ఈ ఆంక్షలను ఖచ్చితంగా పాటించాలని ఎస్పీ తెలిపారు.

## సింగరేణి దినోత్సవ వేడుకలను జయప్రదం చెయ్యండి..

**ఏరియా మేనేజర్ ఎన్.రాధాకృష్ణ**



**మందమర్రి,డిసెంబర్11(సూర్యరేఖ)** ఈ నెల 23వ తారీఖున నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకలను ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు,పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను జయప్రదం చేయాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ కోరారు. ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అధ్యక్షతన అన్ని గనుల డిపార్ట్మెంట్ల అధికారులతో,ఉన్నత అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 23న నిర్వహించే సింగరేణి దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు.ఈ వేడుకలో అన్ని రకాల ఆహార స్టాల్స్,కంపెనీకి సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు, అలాగే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం,జిఎల్.ప్రసాద్,ఏరియా (ఈఅండ్ ఎం)భగవతి,ఎస్.కె ఏజెంట్ ఖాదిర్, డీజీఎం (పర్సనల్)సిహెచ్ అశోక్,డీజీఎం (ఐఈడి) కిరణ్ కుమార్,డివై సిఎంఓ ఏరియా హాస్పిటల్ మధు కుమార్,సివిల్ (ఎస్సీ)శ్రీధర్, ఎన్విరాన్ మెంట్ అధికారి వెంకట్ రెడ్డి,ఏరియా ఉన్నత అధికారులు, గని మేనేజర్లు,గనుల సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్ష రేసులో కడిగే శేఖర్





**ఉప్పల్,డిసెంబర్11(సూర్యరేఖ)** నూతనంగా ఏర్పాటైన బీరప్పగడ్డ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేసులో కడిగే శేఖర్ ముందు వరుసలో ఉన్నారు.బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం పని చేస్తున్నారు.పార్టీ ఆదేశాల మేరకు ఏ కార్యక్రమం బాధ్యతలు అప్పజెప్పిన విజయవంతం చేస్తూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయడం జరిగింది.పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పడుతున్న శేఖర్ కి అధ్యక్ష పదవి ఇవ్వాలని పలువురు కోరడం జరిగింది. పార్టీలో మంచి పట్టు గుర్తింపు పొందిన కడిగ శేఖర్ ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది.ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని గురువారం కలిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరడం జరిగింది. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

## మెహిదీపట్నం బస్టాప్ లో ఆటో డ్రైవర్లపై ట్రాఫిక్ ఏసిపి ధనలక్ష్మి స్పెషల్ డ్రైవ్..



**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్11(సూర్యరేఖ)**మెహిదీపట్నం బస్టాప్ పరిసర ప్రాంతల్లో ట్రాఫిక్ ఏసిపి ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించిన పలువురు ఆటో డ్రైవర్లపై ఈ చలానాలు విధించారు.అదనంగా,ఒక డ్రైవర్పై డీడీ కేసు కూడా నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు.ఉల్లంఘనలు చేసిన డ్రైవర్లకు ట్రాఫిక్ ఏసిపి ధనలక్ష్మి కౌన్సిలింగ్ ఇచ్చి,ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమ నిబంధనలు తూచా తప్పక పాటించాలని హిత బోధ చేసారు.

# రోగి చికిత్స కోసం సి.ఎం.ఆర్.ఎఫ్ లెటర్ అందజేసిన ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్



**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్11(సూర్యరేఖ)** పంజాగుట్టలోని మెస్సర్స్ నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రికి సి.ఎం.ఆర్.ఎఫ్ పథకం కింద షేక్ హుస్సేన్ కుమార్తె అయిన ఆఫ్రీన్ బీకి మెరుగైన చికిత్స నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరు కాబడిందని,హైదరాబాద్ ఎం.పి అసదుద్దీన్ ఒవైసీ సూచన మేరకు జారీ చేయబడిన లేటర్ ను రోగి బంధువుకు ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ మాట్లాడుతూ. జగిత్యాల జిల్లా జగిత్యాల ఇందిరానగర్ కు చెందిన షేక్ హుస్సేన్ కుమార్తె అయిన ఆఫ్రీన్ బీకి మెరుగైన చికిత్స నిమిత్తం రూ.3.50లక్షల వేలు మంజూరుతో చికిత్సను కొనసాగించాలని సంబంధిత వ్యక్తికి చికిత్స అందించడానికి అవసరమైన చర్యలు తీసుకుని,చికిత్స పూర్తయిన తర్వాత బిల్లును పంపవలసిందిగా కోరడమైనదని తెలిపారు.

## ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం..

**74 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేసిన కలెక్టర్**



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్ 11 (సూర్యరేఖ)** ఎన్నికల విధులపట్ల నిర్లక్ష్యం వహించి గైర్హాజరు అయిన74 మంది ఎన్నికల సిబ్బందికి షోకాస్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు. గురువారం జరిగిన మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల విధులకు జిల్లా వ్యాప్తంగా 74 మంది ఎన్నికల సిబ్బంది గైర్హాజరయ్యారని,వారికి షోకాస్ నోటీసులు పంపినట్లు కలెక్టర్ తెలిపారు.ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను కాదని, జవహర్‌లాల్ నెహ్రూ ఎలా ప్రధాని అయ్యారు.?

భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్

**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్11(సూర్యరేఖ)** ఓటు చోరీ కాంగ్రెస్ నైజం అని విపక్షనేత రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనాయని భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ తోసిపుచ్చారు.ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ నాయకులు జవహర్లాల్ నెహ్రూ,ఇందిరాగాంధీ,సోనియాగాంధీ వేర్వేరు సందర్భాల్లో ఓటుచోరీకి పాల్పడ్డారని చరిత్ర చెబుతోందని అన్నారు.స్వాతంత్ర్య వచ్చిన తర్వాత ప్రధాని పదవికి సర్దార్ వల్లభభాయ్ పటేల్ కు 28 మంది మద్దతు పలికారని,నెహ్రూకు కేవలం ఇద్దరు అండగా నిలిచారని అయినా నెహ్రూయే ప్రధాని ఎలా అయ్యారని అది తొలి ఓటుచోరీ అని వెంకటేష్ యాదవ్ గుర్తు చేసారు.ప్రధానిగా ఇందిరాగాంధీ ఉన్నప్పుడు ఆమె ఎన్నికను కోర్టు రద్దుచేస్తే తనకు తాను ఆమె చట్టపరమైన రక్షణ కల్పించుకున్నారని అది రెండో ఓటుచోరీ అని భారతీయ పౌరురాలు కాకముందే సోనియాగాంధీ ఓటరుగా నమోదవడం మూడో ఓటుచోరీ అని అయన పేర్కొన్నారు.ఓటు చోరీపై పక్షనేత రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలు చూస్తుంటే దొంగ నే దొంగ దొంగ అని అరచినట్టు ఉందన్నారు.నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు 1952,57,61లలో సర్ (సార్)ను చేపట్టారని బీజేపీ కొత్తగా సర్ (సార్) ను తీసుకురాలేదని వెంకటేష్ యాదవ్ గుర్తుచేశారు. బీజేపీనే ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీస్తుందని భావిస్తున్న విపక్షాలు నిజానికి భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు విపక్షాలు భంగం కలిగిస్తున్నాయని అన్నారు. ఈవీఎంలను 1989లో రాజీవ్ గాంధీ తెచ్చారని వాటిని తొలిసారిగా 2004లో వాడినప్పుడు,ఆ తర్వాత 2009లో కూడా కాంగ్రెస్ సే గెలిచిందని గుర్తుచేశారు.భారత రాజకీయ చరిత్రలో చోటుచేసుకున్న ప్రధాన ఓటు చోరీ సంఘటన ఇందిర చేసిన ఓట్ చోరీ 1975లో ఇందిర అక్రమ పద్ధతిలో గెలిచినట్లు నిర్ధారించిన కోర్టు ఆమె ఎన్నికను రద్దు చేసిందని,ఆమె రాజీనామా



చేయకుండా,ఆమెనే ఎమర్జెన్సీని విధించి తనకు తానే రక్షణ కల్పించుకుందని తెలిపారు.విపక్షనేత రాహుల్ గాంధీ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని హితబోధ చేసారు.

# కొత్త ముసాయిదా విత్తనాల బిల్లు 2025లో తెలంగాణ ఉద్యాన నర్సరీల నమోదు (నియంత్రణ) చట్టం,2010ని జాతీయ నమూనా చట్టంగా స్వీకరించండి

శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి.రాజిరెడ్డి

**రాజేంద్రనగర్,డిసెంబర్11(సూర్యరేఖ)** భారతదేశంలో ఉద్యానవన పంటల విస్తారమైన అవకాశాల దృష్ట్యా,ఇది అత్యంత శక్తివంతమైన రంగాలలో ఒకటిగా ఉద్భవించింది.భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తోంది.దీనికి నాణ్యమైన నర్సరీలు, కూరగాయల విత్తనాలు వంటి ప్రధాన నాణ్యమైన ఇన్‌పుట్‌లు అవసరం.రైతుల ఆదాయాన్ని పెంచడం, ఉపాధిని సృష్టించడం,విలువ జోడింపును ప్రోత్సహించడంతో పాటు ఎగుమతులను పెంచడం ద్వారా ఉద్యానవన పంట గ్రామీణ శ్రేయస్సుకు కీలకమైన చోదక శక్తి కూడా.ఈ నేపథ్యంలో, భారతదేశ ఉద్యాన రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రైవేట్ కూరగాయల విత్తనాలు పండ్ల నర్సరీలను నియంత్రించడంలో విజయం సాధించినందున తెలంగాణ ఉద్యానవన నర్సరీల రిజిస్ట్రేషన్ (నియంత్రణ) చట్టం,2010ను కొత్త ముసాయిదా విత్తనాల బిల్లు 2025లో చేర్చడానికి జాతీయ నమూనా చట్టంగా స్వీకరించాలని శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి.రాజిరెడ్డి తెలిపారు. ప్రతిపాదిత ముసాయిదా విత్తన బిల్లు,2025లో మొక్కల నర్సరీల గురించి కొన్ని నిబంధనలు మాత్రమే చేయబడ్డాయి.కానీ ఉద్యాన నర్సరీ మొక్కలు, అంటు మొక్కల నాణ్యతను నియంత్రించడానికి అవి సరిపోవు అని



ఆయన అన్నారు.విత్తన ప్యాకెట్లపై మాత్రమే కాకుండా ఎండ్-టు-ఎండ్ ట్రేసబిలిటీ కోసం నర్సరీ,అంటు మొక్కలకు సైతం తప్పనిసరి చేయాలని ఆయన నొక్కి చెప్పారు.తెలంగాణ ఉద్యాన నర్సరీల రిజిస్ట్రేషన్(నియంత్రణ) చట్టం, 2010 అన్ని ఉద్యానవన నర్సరీలకు ప్రామాణికమైన, ఆరోగ్యకరమైన నాణ్యమైన మొక్కలు,అంటు మొక్కల ఉత్పత్తి పంపిణీని నిర్ధారించడానికి తప్పనిసరి లైసెన్సింగ్ ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు. 'చట్టం కీలక నిబంధనలను నిర్వచిస్తుంది.సమర్థ అధికారులను నియమించడానికి ప్రభుత్వానికి అధికారం ఇస్తుంది. ప్రతి నర్సరీ యజమాని నిర్దేశించిన ప్రమాణాల ఆధారంగా లైసెన్స్ పొందడం కాలానుగుణంగా పునరుద్ధరించడం తప్పనిసరి చేస్తుంది.ఈ చట్టం లైసెన్స్ హోల్డర్ల విధులను వివరిస్తుంది.వీటిలో ఖచ్చితమైన రికార్డులను నిర్వహించడం వంటివి ఉన్నాయి.తెగుళ్ళు, వ్యాధుల వ్యాప్తిని నివారించడానికి నిర్దిష్ట ఉద్యానవన మొక్కల దిగుమతి,ఎగుమతి లేదా రవాణాను నియంత్రించడానికి లేదా నిషేధించడానికి కూడా ఇది ప్రభుత్వానికి అధికారం ఇస్తుంది'అని డాక్టర్ రాజిరెడ్డి అన్నారు. 'రైతులు,వినియోగదారులను రక్షించడానికి, ఈ చట్టం నిబంధనలను పాటించని సందర్భాలలో లైసెన్స్‌లను తనిఖీ చేయడం నిలిపివేయడం,రద్దు చేయడానికి యంత్రాంగాలను అందిస్తుంది. అప్పీళ్లు, సవరణలకు సంబంధించిన నిబంధనల తో పాటు, ఇది అధికారులకు నర్సరీలలోకి ప్రవేశించి తనిఖీ చేసే అధికారాన్ని ఇస్తుంది. ఉల్లంఘనలకు జరిమానాలను విధిస్తుంది. కంపెనీలు లేదా సంస్థలను వాటి నిర్వహణలో జరిగిన నేరాలకు జవాబుదారీగా ఉంచుతుంది.ఈ లక్షణాలు సమిష్టిగా బలమైన నియంత్రణ పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తాయి. ఉద్యాన నర్సరీ కార్యకలా పాలపై జాతీయ పర్యవేక్షణను బలోపేతం చేయడానికి సీడ్స్ బిల్లు 2025లోతెలంగాణ ఉద్యాన నర్సరీల రిజిస్ట్రేషన్ (నియంత్రణ) చట్టం,2010 చేర్చాలి' అని డాక్టర్ దండ రాజిరెడ్డి విసి ఎస్కేఎల్‌టిజిహెచ్‌యు అన్నారు.

# పగడి మారి గ్రామం అభివృద్ధి లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థి సత్యనారాయణగౌడ్

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్11 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,ఊటుకూరు మండలం,పగడ్డిమారి గ్రామం అభివృద్ధి నాలక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సత్య నారాయణగౌడ్ అన్నారు.గ్రామస్తుల సహకారంతో గ్రామంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో డప్పు చప్పుళ్ళతో ఊరంతా సత్యనారాయణగౌడ్ వెంటనడిచింది. ప్రజల ఆశలను నెరవేర్చడానికి పగడి మారి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి ఈసారి తమకు అవకాశం ఇవ్వాలని,ప్రచారంలో బాగంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఓటరినీ హృదయపూర్వకంగా అభ్యర్థించారు.ఈ నెల14వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై తమ విలువైన ఓటును వేసి,అత్యధిక మెజారిటీతో గెలి పించాలని గ్రామస్థులను కోరారు.ప్రస్తుత ప్రతి పక్ష పార్టీల పెద్దలు,వారి స్వంత లాభాలకు ఒకటై ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నాయని,నిజాలు తెలుసుకునీ విద్యావంతులు, పెద్దలు దీనిని గమనించాలని విజ్ఞప్తి చేశారు గ్రామంలో తాగునీరు,రహదారులు, పారుదల



శానిటేషన్,పేదల సంక్షేమంవంటి సమస్య లను ప్రాధాన్యంగా తీసుకొని వెంటనే పరిష్కరించే బాధ్యత తనదేనని సత్యనారాయణగౌడ్ హామీ ఇచ్చారు.గ్రామ యువతకు ఉపాధి అవకాశాలు మహిళల సాధికారత,వృద్ధులు -వివాహితులకు అవసరమైన ప్రభుత్వ పథకాల సకాల ప్రయోజనాలను అందించే దిశగా కృషి చేస్తానని తెలిపారు.ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్రామ యువకులు మహిళలు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆశీర్వదిస్తే గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా..

చిన్నగనాపూర్ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పూలబోయిన మల్లేష్



**కొల్చారం,డిసెంబర్11(సూర్యరేఖ)** బాలు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన పులెబోయిన మల్లేశంను గెలిపిస్తే ముందుండి,ఏ ఆపద వచ్చినా దగ్గరుండి ఆదుకుంటామని సూరయ్యగారి నరేందర్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం చిన్నగన్పూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పులెబోయిన మల్లేశంకు మద్దతుగా సొసైటీ మాజీ చైర్మన్ రంగారెడ్డి,ఏడుపాయల మాజీ డైరెక్టర్ బాగారెడ్డి, ఉద్యమ నాయకులు సోమ నరసింహులు తో పాటు గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కమ్మర్ మల్లేశంతో కలిసి ఇంటింటికి తిరుగుతూ బాలు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సునీతరెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు.ఈ సందర్భంగా అభ్యర్థి పులబోయిన మల్లేశం మాట్లాడుతూ... గ్రామాభివృద్ధికి ప్రభుత్వ నిధులతో పాటు సొంతం మేనిఫెస్టో అమలు పరిచి అభివృద్ధి చేస్తానన్నారు.ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన 12 మంది వార్డు సభ్యులు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలి..

భారతీయ యువ మోర్చా రాష్ట్రకార్యవర్గ సభ్యుడు రాగం అర్జున్

గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన రాగం అర్జున్



**మేడ్చల్,డిసెంబర్11(సూర్యరేఖ)** గ్రామంలోని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే సదుద్దేశంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు భారతీయ యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగం అర్జున్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన గురువారం మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని గిర్మాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పేద,మధ్య తరగతి సామాన్య కుటుంబాలకు షుగర్ బీపీ, జనరల్ చెకప్ సేవలను అందించిన అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాగం అర్జున్ మాట్లాడుతూ... అనారోగ్యం పేదలకు వృద్దులకు భారమైతదని వారి ఆరోగ్యం బాగుండాలనే సదుద్దేశంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు.ఈ ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యులకు,సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వంగేటి హన్మంత్ రెడ్డి,కొండం ఆంజనేయులు,నీరుడి దశరథ్,అనిల్ రెడ్డి,తావుల శివ,నిరుడు నిఖిల్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఊపందుకున్న ఎన్నికల ప్రచారం..

గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం ఆశీర్వదించండి..



**మందమర్రి,డిసెంబర్11(సూర్యరేఖ)** మండలంలోని10 గ్రామ పంచాయతీల పరిధిలో పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థులు ప్రచారాన్ని గురువారం ముమ్మరం చేశారు.గ్రామం అభివృద్ధి జరగాలంటే తప్పకుండా తమకే ఓటు వేసి గెలిపించాలని కోరుతూ అభ్యర్థులు పోటా పోటీగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆశతో కాదు ఆశయంతో వస్తున్నాం ఆశీర్వదించండి అంటూ మండలంలోని అందుగులపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ముత్యం రమరాజేష్, సిపిఐ బలపరిచిన రొడ్డ తిరుమలనరేష్ ల బ్యాటు గుర్తుకు,బిఆర్ఎస్ బలపర్చిన లౌడం శ్రీలతరాజ్ కుమార్ ల ఫుట్ బాల్ గుర్తులకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయా పార్టీల అభ్యర్థులు తమ మద్దతు దారులతో గడప గడపకు తిరుగుతూ ఆడపడుచులకు బొట్లు పెడుతూ ఓటు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు మద్దతు దారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో గ్రామానికి సేవలు అందించే మహా భాగ్యం కల్పించండి

ప్రత్యేకంగా తన సొంత ఖర్చులతో గ్రామ ప్రజలకు (మినరల్ తాగునీటి సౌకర్యం) కల్పిస్తాను..
సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామంలో అండర్ డ్రైనేజీ,సి.సి.రోడ్లు వేయిస్తాను..
గ్రామంలో అంగన్వాడి పాఠశాల భవన నిర్మాణం చేపడతా..
ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చినా మీ కష్ట సుఖాల్లో పాలు పంచు కుంటా..
కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థిగా !
మకుటుంబము లేని మహారాజు,పేదల పాలిటి పెన్నిధి.బి.సుదర్శన్ రెడ్డి








**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్11 (సూర్యరేఖ)** నారాయణపేట మండలం,సింగారం గ్రామంలో జరగ బోయే స్థానిక సంస్థ ఎన్నికలలో భాగంగ కాంగ్రెస్, బిఆర్.ఎస్ పార్టీలు బలపరిచిన సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థి బి.సుదర్శన్ రెడ్డి మకుటం లేని మహా రాజుఅని ప్రజలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ పదవిలో ఉన్న బి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. సర్పంచ్ పదవి లోకి వచ్చిన తర్వాత గ్రామంలో అభివృద్ధి పనులు,అండ ర్ డ్రైనేజీ కాలువలు,సీసీ రోడ్లు,అంగన్వాడి పాఠశాల భవన నిర్మాణ పనులు చేపడతామని,(ప్రత్యేకంగా తన సొంత ఖర్చులతో ప్రజలకు మినరల్ వాటర్ త్రాగు నీటి సదుపాయం కల్పిస్తానని,)గ్రామంలో ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చిన ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచు కుంటానని,అంతే గాక గ్రామ ప్రజల నుండి 80 /శాతం అనుకూలంగా సపోర్టు ఉందని, గ్రామంలో ముఖ్యమైన దేవాలయాల్లో అభివృద్ధికై భక్తులసే వార్తము పాలిష్ బండలు మార్బుల్స్, వేయించడం జరిగిందని దేవాలయాలకు త్రాగు నీరు ట్యాంకులు,గ్రామం చుట్టూ చివరి భాగంలో పశువులకు నీళ్ళతొట్లు గ్రామంలో పాడి పరిశ్రమ,కూరగాయలకు అధిక ప్రాధాన్యత నిస్తూ, ముందు కొచ్చే రైతులను ప్రోత్సహిస్తూ,పదవ తరగతి ఇంటర్మీడియట్, డిగ్రీ,చదువుతున్న విద్యార్థులకు నా వంతు ప్రయత్నిస్తానని,గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఇంత వరకు జరగని పనులకు భవిష్యత్తు తరాలలో ప్రజలతో మాట్లాడుకునే విధంగా తయారు చేస్తాను,సింగారం గ్రామం అంటే బంగారు బాటలుగా ఉండే విధంగా చేయిస్తానని మీ అందరూ సహకారంతో ఎప్పటి కప్పుడు మీ సలహాల మేరకు అభివృద్ధి చేద్దామని, కలిసి అభివృద్ధి బాటలో ప్రజలతో పాటు నేను ఉంటానని ఇండిపెండెంట్ అభ్యర్థిగా బి.సుదర్శన్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి మీ ఆపదలో..అండగా ఉంటా

**కోనాపూర్ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మోత్కు నిర్మల మల్లేశం..**





**కొల్చారం,డిసెంబర్11(సూర్యరేఖ)**మెదక్ జిల్లా కొల్చారం మండలం కోనాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మోత్కు నిర్మల మల్లేశం మాట్లాడుతూ...నన్ను ఒక్కసారి ఆశీర్వ దించండి ఆపదలో మీ వెన్న అంటూ ఉంటా అని గ్రామ ప్రజలకు ఇంటింటి గడపకు తిరిగి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ... గ్రామంలో ఉన్న సమస్యల వెనువెంటనే పరిష్కారం చేస్తానని నిరుపేదలకు ఏ ఆపద వచ్చి నా ఆదుకుంటానని గ్రామ అభివృద్ధికి సహకారం చేస్తానని,గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో కోనాపూర్ గ్రామాన్ని దత్తత తీసుకునేలా అభివృద్ధి చేసి చూపిస్తానని నిర్మల మల్లేశం తెలిపారు. గురువారం భారీ ఎత్తున గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో ప్రచారం చేస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ నేనున్నానంటూ మీ ఓటు కత్తెర గుర్తుకు ఓటి వేసి గెలిపించాలని నిర్మల మల్లేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో మోత్కు నిర్మల మల్లేశం తుంకులపల్లి సంతోష్ రావు,చాకలి బాగయ్య మహంకాళి నరసింహులు బండి రాజు, చిన్నిల్లి ఎల్లయ్య,చిన్నెల్లి రాజు కన్నారం మొగులయ్య మేతరి ఏసు,ఎర్ర నవనీత, బండి లక్ష్మి అంజయ్య, కన్నారం దేవకరణ రమేష్, మహంకాళి పుష్పలత శేఖయ,చాకలి కిష్టమ్మ,ఎర్ర డానియల్, సాలె వెంకటేశం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్**




**మంచిర్యాల,డిసెంబర్11(సూర్యరేఖ)** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని దొనబండ, సబ్బెపల్లి గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, పెద్దంపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలను మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి సందర్శించి ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.మొదటి విడతలో భాగంగా జిల్లాలోని జన్నారం,దండేపల్లి, లక్షెట్టిపేట,హాజీపూర్ మండలాలలో ఏకగ్రీవం అయిన స్థానాలను మినహాయించి మిగిలిన 81 గ్రామపంచాయతీ సర్పంచ్,514 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండగా ఎన్నికల అనంతరం గెలుపొందిన అభ్యర్థులు పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు.మొదటి విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, పోలింగ ,పోలీస్ సిబ్బంది సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. 80.04 శాతం ఓటింగ్ జరిగిందని జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ నెల 14,17 తేదీలలో జరగనున్న 2వ,3వ విడతల ఎన్నికలను అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శివరాంపల్లిని సులేమాన్ నగర్ డివిజన్ లో కలుపొద్దు..

**ఎమ్మెల్యేకు శివరాంపల్లి వాసుల వినతి**




**రాజేంద్రనగర్,డిసెంబర్11(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లిని సులేమాన్ నగర్ లో కలపడాన్ని వ్యతిరేకిస్తూ స్థానికులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను కలిశారు.ఈ మేరకు స్థానికులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను వివరించారు. గతం నుండి కాటేదాన్ రెవెన్యూ పరిధిలోని అన్ని బస్తీలను కలిపి డివిజన్ ఏర్పాటు చేయడం జరిగింది కానీ శివరాంపల్లి గ్రామాన్ని సులేమాన్ నగర్ లో కలపడం జరిగిందన్నారు.తమ గ్రామంలో దాదాపు 15 వేల ఓటర్లు ఉన్నారని,తమ ప్రాంతాన్ని నూతనంగా ఏర్పడిన కాటేదాన్ లో గాని ఇంతకుముందు ఉన్న రాజేంద్రనగర్ డివిజన్లో గాని కలపాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. శివరాంపల్లి గ్రామం తరపున గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ పెండ్యాల చంద్రమోహన్,ఎస్.ప్రతాపరెడ్డి,సింగిల్ విండో మాజీ చైర్మన్ ఆర్.యాదిరెడ్డి,మాజీ కౌన్సిలర్,సీనియర్ నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి,ఎం.ప్రభాకర్ రెడ్డి,బి. శంకర్,సన్నీ,రాహుల్ రెడ్డి,ఎస్.రాజశేఖర్ రెడ్డి,ఏ. సురేష్,డి.రమేష్,శ్రీధర్ రెడ్డి,నాగబాబు ఇంద్రారెడ్డి,పిట్టల మధుసూదన్,సదల వెంకట్ రెడ్డి,రొక్క మహేందర్ రెడ్డి,సదాల గోవర్ధన్ రెడ్డి,మనోహర్,నరోత్తం రెడ్డి,గద్దెల విజయ్,గాంధీ బుట్ట ఆనంద్,మోహన్ రావు,సాంబ,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్ ఫయాజ్ ను పరామర్శించిన మహమ్మద్ జహీరుద్దీన్



**రాజేంద్రనగర్,డిసెంబర్11(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ సులేమాన్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఫయాజ్ త్వరగా కోలుకోవాలని పార్టీ నాయకులు మహమ్మద్ జహీరుద్దీన్ ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన మహమ్మద్ ఫయాజ్‌ను మర్యాదపూర్వకంగా ఆసుపత్రిలో కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా జహీరుద్దీన్ మాట్లాడుతూ...నిరంతరం ప్రజల కోసం పని చేసే నాయకుడు ఫయాజ్ అని,ఆయన నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని,త్వరగా కోలుకొని ఆరోగ్యంగా తిరిగి ఇంటికి రావాలని మనస్ఫూర్తిగా కోరారు.

## భవానీకాలనీ,ప్రేమావతిపేట,మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోనే కొనసాగించాలి..

**గోదా పాండుయాదవ్ డిమాండ్**



**రాజేంద్రనగర్,డిసెంబర్11(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని భవానీకాలనీ,ప్రేమావతి పేట్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోనే ఉండాలని,ఎన్నికల కోసమే మైనార్టీ కాలనీని తెచ్చి కాటేదాన్ డివిజన్ లో కలిపారని అధ్యక్షుడు గోదా పాండుయాదవ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికల కోసమే ఇలాంటి పనులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.యధావిధిగానే ఆ కాలనీని ఉంచాలని,ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని మండిపడ్డారు.కాటేదాన్ లో బాబుల్ రెడ్డినగర్,సాయిబాబానగర్,నేతాజీనగర్,శ్రీరామ్ నగర్,వెంకటేశ్వరకాలనీ బుద్వేల్ రైల్వే స్టేషన్,మైలార్ దేవ్ పల్లి విలేజ్,ప్రగతికాలనీ,బృందావన్ కాలనీ టాటానగర్,మైలార్ దేవ్ పల్లి రైల్వే గేట్ నియర్ కాలనీ అలీనగర్ నూరి స్మశాన ఘాట్ వరకు,శివరాంపల్లి రైల్వే ట్రాక్ నుంచి కలుపుకొని మైలార్ దేవ్ పల్లి రైల్వే ట్రాక్,అలీ నగర్,బండ్లగూడ పోలీసుస్టేషన్ వెనుక వైపు రైల్వే ట్రాక్ వరకు ఉందన్నారు.ఇలాంటి నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు..

# క్రీడాభివృద్ధికి కృషి చేస్తా



క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్,డిసెంబర్11(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో క్రీడాకారుల అభ్యున్నతికి తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఓపెన్ కిక్ బాక్సింగ్ హారిక -42 కేజీ,2 గోల్డ్ మెడల్స్ గెలిచి వెస్ట్ జోనల్ కే లో ఇండియా కిక్ బాక్సింగ్ టోర్నమెంట్ 2025 కి ఎంపికయింది.పూజారి గౌరీ -28 కేజీ,3 సిల్వర్ మెడల్స్,పి అఖిల్ -42కేజీ,1 సిల్వర్ మెడలు,బ్రౌన్స్ గెలిచి వాక్కు ఇండియా ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ 2026 ఢిల్లీలో జరిగే టోర్నమెంట్ కు ఎంపిక అయ్యారు.తెలంగాణ స్టేట్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మహిపాల్,రంగారెడ్డి జనరల్ సెక్రెటరీ కోచ్ నర్సింగ్ రావు,సపోర్టు ఇలాంటి మెడల్స్ ఇంకెన్నో సాధించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ మేరకు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ మేరకు వారిని ఎమ్మెల్యే అభినందించారు.అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సోమ శ్రీనివాస్ గుప్త,సందుల హనుమంత్,హనుమంత్ రాయుడు నర్సింహా సింహాద్రి,ఇతరులు,పెద్దలు పాల్గొన్నారు.

# ముగిసిన వ్యవసాయ విశ్వవిద్యాలయం యూజీ కోర్సుల ప్రవేశాల ప్రక్రియ

**2025-26 విద్యా సంవత్సరం సుమారు 1800 సీట్లు భర్తీ చేసినట్లు ఉపకులపతి అల్దాస్ జానయ్య వెల్లడి**

**వ్యవసాయ విశ్వవిద్యాలయం సమగ్ర అభివృద్ధికి నాబార్డు నుంచి రూ.850 కోట్ల నిధుల కోసం ప్రతిపాదనలు.**

**కేంద్ర ప్రభుత్వం నుంచి మరో రూ.456 కోట్ల ఆర్థిక సాయం కోసం**







**రాజేంద్రనగర్,డిసెంబర్11(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులలో సీట్ల భర్తీ ప్రక్రియ విజయవంతంగా ముగిసిందని వర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ప్రకటించారు.2025-26 విద్యాసంవత్సరంలో విశ్వ విద్యాలయం పరిధిలోని బీఎస్సీ అగ్రికల్చర్,బీటెక్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, బీటెక్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్,బీఎస్సీ కమ్యూనిటీ సైన్స్ తదితర కోర్సుల్లోని దాదాపు1800 సీట్లను వివిధ దశల్లో జరిగిన కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేసినట్లు ఆయన తెలిపారు.గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం దాదాపు 200 సీట్లను అదనంగా భర్తీ చేశామని చెప్పారు.అలాగే వ్యవసాయ కూలీల కోటాను కూడా ఈ సంవత్సరం తొలిసారిగా అమలు చేశామని తెలిపారు.ఈ ఏడాది దాదాపు 12 వేలకు పైగా దరఖాస్తులు వచ్చినట్లు ఆయన వివరించారు. ఈ ఏడాది కోడంగల్,హుజూర్నగర్ నిజామాబాద్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ కళాశాలలోనూ 30 సీట్ల చొప్పున మొత్తం 90 సీట్లు భర్తీ చేసినట్లు ఆయన వివరించారు.నూతనంగా ఏర్పాటుచేసిన ఈ కళాశాలలో తరగతులు, సంవత్సరం పాటు హైదరాబాదు,రాజేంద్రనగర్ లోని క్యాంపస్ లోనే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆస్ట్రేలియాలోని వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీతో కలిసి ప్రారంభించిన డ్యూయల్ డిగ్రీ కోర్సులోనూ ప్రవేశాలు కల్పించామని ఇందులో సుమారు22 మంది విద్యార్థులు చేరినట్లు ఆయన చెప్పారు. వ్యవసాయ విద్యను అన్ని వర్గాల వారికి అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. అందుకోసమే వ్యవసాయ కోర్సుల స్పెషల్ కోటా,ఎన్నారై స్పాన్సర్ కోటా ఫీజులను భారీగా తగ్గించామని జానయ్య వివరించారు.ఎంతో చారిత్రాత్మక నేపథ్యం ఉండటమే కాకుండా దేశంలో ఆహార భద్రతకు హితోధికంగా కృషి చేసిన రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయానికి రూ.456 కోట్ల రూపాయల కేంద్ర సాయం అందించాలని ప్రతిపాదనలు పంపినట్లు ప్రొఫెసర్ జానయ్య పేర్కొన్నారు.ప్రత్యేక గ్రాంట్ ద్వారా ఈ నిధులు సమకూర్చాలని ప్రతిపాదించినట్లు వివరించారు. అలాగే, వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వివిధ పరిశోధనా కేంద్రాలు,కళాశాలలో మౌలిక వసతుల కల్పన ఉన్నతీకరణ కోసం రూ.850 కోట్ల ప్రతిపాదనలు నాబార్డ్ కు సమర్పించడం జరిగిందని ఉపకులపతి జానయ్య తెలిపారు.ఈ నిధులు అందినట్లయితే మరో 30-40 ఏళ్ల భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన మౌలిక వసతుల కల్పన జరుగుతుందని ఆయన వివరించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో నూతనంగా ఏర్పాటైన వ్యవసాయ కళాశాలలోని ఖాళీలతో పాటు, ప్రస్తుతం వ్యవసాయ విశ్వవిద్యాలయంలోనీ బోధన, పరిశోధన,విస్తరణ విభాగాలలో సుమారు 550 టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. అయితే రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలలో ఉన్న ఖాళీల భర్తీకి ప్రభుత్వం అనుమతిస్తే,వాటితో పాటు వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని ఖాళీలను కూడా భర్తీకి కృషి చేస్తామని తెలిపారు.అందరి సమిష్టి సహకారంతో ఈ ఏడాది ప్రవేశాలను విజయవంతంగా నిర్వహించామని ఉపకులపతి తెలిపారు.

# హామీలు ఇవ్వను అందుబాటులో ఉండి పనిచేస్తాను




చిన్న ఘనపూర్ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి పి.రాజ గౌడ్







**కొల్చారం,డిసెంబర్11(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ స్వసంత్ర సర్పంచ్ అభ్యర్థి పి.రాజుగౌడ్ యువకుల అభిమానంతో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా చిన్న ఘనపూర్ గ్రామపంచాయతీ నుండి పోటీ చేస్తున్నానని ఆయన తెలిపారు.నేను హామీలు ఇవ్వను ఆపదలో ఉన్నవారికి ఆదుకుంటాను అని రాజగౌడ్ తెలిపారు.నాకు బ్యాట్ గుర్తుకు ఓటేసి సర్పంచ్ చేయ గెలిపిస్తే పగలు రాత్రి అనక ప్రజల కోసం పనిచేస్తానని రాజగౌడ్ తెలిపారు.హామీలు ముఖ్యంకాదు అభివృద్ధి కావాలి అని,చిన్న ఘనపూర్ గ్రామంలో వీధిలో గుండా మురికి కాలువలు ఉన్నాయని,అలాగే నీటి సమస్య, లంబాడి తండాలో సిసి రోడ్లు లేవని లంబాడి తండా ప్రజలు తెలిపారని ఆయన అన్నారు.ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చూపిస్తా హామీలు ముఖ్యం కాదు గ్రామ అభివృద్ధి కావాలని ఆశయంతో ముందుకు వచ్చానని పి.రాజగౌడ్ తెలిపారు.ఈ ప్రచారంలో భాగంగా ఆయనతోపాటు యువ నాయకులు బైకరి శ్రీకాంత్,కిట్టు,మల్లేశం,కృష్ణ యువ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ సీఐగా ముత్తుయాదవ్ బాధ్యతల స్వీకరణ..




**రాజేంద్రనగర్,డిసెంబర్11 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సీఐగా ముత్తుయాదవ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేస్తున్న సీఐ కాస్ట్రోరెడ్డిని హైదరాబాద్ మల్టీజోన్ 2 ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.ఆయన స్థానంలో కూకట్ పల్లి ట్రాఫిక్ సిఐగా పనిచేస్తున్న ముత్తుయాదవ్ ను నియమించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ ముత్తుయాదవ్ మాట్లాడుతూ... పోలీస్? స్టేషన్? పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలకు సేవలను అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు.అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు.బాధ్యతలు స్వీకరించిన సీఐకు ఎస్ఐలు,సిబ్బంది అభినందనలు తెలిపారు.

## జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన మొదటి విడత పంచాయితీ ఎన్నికలు..

జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,డిసెంబర్11(సూర్యరేఖ)** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గురువారం మొదటి విడత సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి, కౌంటింగ్ ప్రక్రియను అదనపు ఎన్నికల అధికారి,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావుతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు-2025మొదటి విడతలో జిల్లాలోని జన్నారం,దండేపల్లి లక్షెట్టిపేట హాజీపూర్ మండలాలలో సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్,కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు.జిల్లాలో గుర్తించిన 24 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజనపై అశోక్ కుమార్ యాదవ్ అంసంతృప్తి,ఆగ్రహం..



**నాంపల్లి,హైద్రాబాద్, డిసెంబర్11(సూర్యరేఖ)** జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజనతో పెంచిన వార్డులపై భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బోడి అశోక్ కుమార్ యాదవ్ అంసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అశోక్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజన పూర్తిగా ఎంఐఎం పార్టీకి అనుకూలంగా వారి చెప్పు చేతల్లో వార్డుల విభజన జరిగినట్టు ఉందని ఆందోళన వ్యక్తం చేసారు.ప్రభుత్వం జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజనను బేషరతుగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు.బీజేపీ కార్పొరేటర్లు కూడా తాము ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్లను పూర్తిగా మూడు,నాలుగు ముక్కలుగా విభజించారని, ఇదంతా కావాలనే చేసినట్లు కనిపిస్తోందని పలువురు బీజేపీ కార్పొరేటర్లు ఆరోపిస్తూ అభ్యంతరాలు వ్యక్తం చేసారని అన్నారు.జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజన అనుభవజ్ఞులైన ప్రభుత్వ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో పూర్తిగా పారదర్శకంగా అన్నీ రాజకీయ పార్టీల ఏకాభిప్రాయంతో తిరిగి నిర్ణయం తీసుకోవాలని అశోక్ కుమార్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# అక్కన్నపేటలో బీజేపీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి యాదగిరి జోరందుకున్న ప్రచారం





**రామాయంపేట,డిసెంబర్11(సూర్యరేఖ)** రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో బీజేపీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి బక్కయ్యగారి యాదగిరి ప్రచార వేగాన్ని మరింత పెంచారు.గ్రామ అభివృద్ధి అజెండాతో ముందుకు సాగుతున్న యాదగిరి గురువారం అక్కన్నపేట రైల్వే స్టేషన్ పరిసరాల్లో ఇంటింటికి సందర్శిస్తూ వినతిపత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా మాట్లాడిన యాదగిరి అక్కన్నపేటలో ఉన్న ప్రతి సమస్యను నా సమస్యగా భావిస్తాను.వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపించేందుకు శాయశక్తులా పనిచేస్తానని హామీ ఇచ్చారు.సామాన్య ప్రజల అవసరాలు గ్రామీణ మౌలిక సదుపాయాలు, తాగునీరు,వీధి లైట్లు,డ్రైనేజీ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్టు పేర్కొన్నారు.ప్రజలు తనపై ఉంచుతున్న నమ్మకమే తనకు శక్తిని స్తోందని యాదగిరి చెప్పారు.లేడీస్ పర్స్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను కోరుతున్నానని ఆయన అభ్యర్థించారు.అభివృద్ధి ప్రధాన ఆశయంగా ముందుకు సాగుతున్న యాదగిరి ప్రచారానికి స్థానికుల స్పందన భారీగా కనిపిస్తోంది.

# కాంగ్రెస్ అభ్యర్థి వెంకుగారి శ్రీలత ప్రచారం జోరు గ్రామ అభివృద్ధికి పలు హామీలు

**రామయంపేట,డిసెంబర్11(సూర్యరేఖ)** రామాయంపేట మండలం ఆర్ వెంకటాపూర్ గ్రామంలో కాంగ్రెస్ బలపరచిన సర్పంచ్ అభ్యరి ్థగా వెంకుగారి శ్రీలత శ్రీధర్ రెడ్డి పోటీ చేస్తున్నారు.ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో ఎన్నికల్లో తాను పోటీ చేస్తున్నానన్నారు.కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం చేస్తుందన్నారు.వీటి మేరకు గ్రామంలోని సీసీ రోడ్లు,డ్రైనేజీలతో బాధపడుతున్న ప్రజలకు సమగ్ర నిర్మాణం చేపడతామన్నారు.అంతేకాకుండా, పెన్షన్లు అందని వితంతువులు వృద్ధులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలను విస్తరించేందుకు కృషి చేస్తామన్నారు.గ్రామంలో వీధి లైట్లు,ఇళ్లు లేని



ప్రజలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్ల నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటామని,అలాగే రేషన్ కార్డు లేని నిరుపేదలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయిస్తామన్నారు. గ్రామస్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక బస్తీ దవాఖాన ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ అభివృద్ధి



పనులను గ్రామ ప్రజలు దృష్టిలో పెట్టుకుని,తమ అమూల్యమైన ఓటును టీవీ రిమోట్ గుర్తు మీద వేసి అత్యధిక మెజార్టీతో తమను గ్రామ ప్రజలు గెలిపించాలని ఆమె అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నర్కుడ గ్రామ సర్పంచ్ గా గడ్డం శేఖర్ యాదవ్





భారీ ర్యాలీ నిర్వహించిన పార్టీ శ్రేణులు

**శంషాబాద్,డిసెంబర్11(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్ మండలం నర్కుడ గ్రామ సర్పంచ్ గా గడ్డం శేఖర్ యాదవ్ 1431 కోర్టు మెజార్టీతో భారీ విజయం సాధించారు.ఈ సందర్భంగా గ్రామం పురవీధుల్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ విజయోత్సవ ర్యాలీలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్,శంషాబాద్ మాజీ జడ్పిటిసి నీరటి తన్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజలు కాంగ్రెస్ పాలనపై పూర్తి సంతృప్తిగా ఉన్నారన్నారు.అందుకే ప్రజలు కాంగ్రెస్ పాలన వైపే మొగ్గు చూపుతున్నారన్నారు.

# ఇబ్రహీంబాగ్ పెద్ద చెరువును శుభ్రంచేసి, దోమల నివారణకు చర్యలు తీసుకోండి

**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్11(సూర్యరేఖ )** ఇబ్రహీంబాగ్ పెద్ద చెరువు సరస్సు ప్రాంతంలో అదుపులేని దోమల ఉత్పత్తి పెరుగుదల కారణంగా స్థానిక నివాసితులు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని సిటిజన్ కౌన్సిల్ సభ్యులు జొన్నకుంటి మధసూధన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిటిజన్ కౌన్సిల్ సభ్యులు జొన్నకుంటి మధసూధన్ మాట్లాడుతూ.. ఇబ్రహీంబాగ్ పెద్ద చెరువును శుభ్రం చేయడానికి సరైన పారిశుద్ధ్య చర్యలను పునరుద్ధరించడానికి జి.హెచ్.ఎం.సి మరియు సంబంధిత విభాగాలు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. చుట్టుపక్కల గల కాలనీలలో నివసించే కుటుంబాల ఆరోగ్యం మరియు శ్రేయస్సును కాపాడటానికి ప్రభుత్వం అధికారులు తక్షణ సరస్సుశుభ్రపరచడం కోసం చర్యలు తీసుకోని సకాలంలో శుభ్రపరచడం చాలా అవసరం అని జొన్నకుంటి మధసూధన్ అన్నారు.




## ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థి బీరవల్లి

నాయకుడిగా కాను,గ్రామ సేవకుడిగా పని చేస్తా..



**ఖమ్మం,డిసెంబర్11(సూర్యరేఖ) :** కల్లూరు మండల పరిధిలోని లింగాల గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ సహకారంతో గ్రామ కాంగ్రెస్ నాయకుల అండదండలతో ఇంటింటి ప్రచార భాగంలో కాంగ్రెస్ అభ్యర్థి బీరవల్లి దిద్దాలు (పెద్దబ్బాయి) జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థికి గ్రామంలోని ప్రతి వీధిలో బ్రహ్మరథం పట్టారు. అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి మాట్లాడుతూ..తనను సర్పంగా ఆశీర్వదిస్తే లింగాల కాంగ్రెస్ నాయకుల సహకారంతో ఈ గ్రామపంచాయతీని జిల్లా స్థాయిలో అభివృద్ధి చేస్తానని ఓటర్లకు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో మహిళలు కాంగ్రెస్ మండల స్థాయి నాయకులు,గ్రామ నాయకులు పాల్గొని ప్రచారం నిర్వహించారు.

## ఆశీర్వదించండి..అభివృద్ధి చేస్తా..

మర్లపాడు సర్పంచ్ అభ్యర్థి బండి వీరబాబు



**ఖమ్మం,డిసెంబర్11(సూర్యరేఖ) :** కల్లూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి అనుచరుడు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సహచరుడు బండి వీరబాబు ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు. మహిళలతో కలిసి ఎన్నికల గుర్తు బ్యాట్ గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను ఇంటింటి ప్రచారంలో కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## రౌడీషీటర్ షేక్ అమీర్ సైబరాబాద్ కమిషనరేట్ బహిష్కరణ..

ఆదేశాలు జారీ చేసిన అత్తాపూర్ సిఐ నాగేశ్వర్ రావు




**రాజేంద్రనగర్,డిసెంబర్11(సూర్యరేఖ)** రౌడీషీటర్ షేక్ అమీర్ ను సైబరాబాద్ కమిషనరేట్ నుంచి ఆరు నెలలపాటు బహిష్కరిస్తూ అత్తాపూర్ సిఐ నాగేశ్వర్ రావు ఆదేశాలు జారీ చేశారు.అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంఎం పహాడికి చెందిన రౌడీషీటర్ షేక్ అమీర్ (26)పై రాజేంద్రనగర్,బండ్లగూడ,బాలాపూర్,అత్తాపూర్, పహాడీ షరీఫ్,ఆర్.జిఐ ఏ పోలీస్ స్టేషన్‌లలో 12 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. షేక్ అమీర్ దాడి,కిడ్నప్,హత్యాయత్నం, బెదిరింపులు,అల్లర్లు వంటి పలు కేసుల్లో నిందితుడు.పలు మార్లు జైలుకు వెళ్లొచ్చిన తన నేర ప్రవృత్తిని కొనసాగిస్తూ బెదిరింపులు,రాబరి దాడులు కొనసాగిస్తున్నాడు.అమీర్ నిరంతర బెదిరింపుల కారణంగా,ప్రజలు అతనికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పడానికి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి భయపడుతున్నారు.ఆమీర్ వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు 6నెలల పాటు నగర బహిష్కరణ విధించడం జరిగిందని ఇన్స్పెక్టర్ తెలిపారు.

# భయపెట్టే 'ఈషా'



హర్రర్ థ్రిల్లర్ 'ఈషా' చిత్రాన్ని వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీవాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీవాస్ ఈనెల 25న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. అఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకుడు. కెఎల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ,'ఇది కేవలం హర్రర్ మాత్రమే కాకుండా థ్రిల్లర్ మూవీ కూడా' అని తెలిపారు. 'ఈ సినిమాతో కచ్చితంగా భయపెడతాం. సినిమా చూసి రాత్రి పూట ఆంజనేయ దండకం చదువుతారు' అని బన్నీవాస్ చెప్పారు. 'సినిమా చూసి భయపడని వారు నాకు కాల్ చేయండి. శ్రీనివాస్ 'ఈషా'ని అద్భుతంగా తెరకెక్కించారు' అని వంశీ నందిపాటి చెప్పారు. హీరో త్రిగుణ్, హెబ్బా పటేల్, దర్శకుడు శ్రీనివాస్ మన్నె, నిర్మాత హేమ వెంకటేశ్వర రావు, మ్యూజిక్ డైరెక్టర్ ఆర్ఆర్ ధృవన్, కెమెరామెన్ సంతోష్ తదితరులు ఈ వేడుకలో పాల్గొని చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు.

# అద్దం ముందు భార్యాభర్తల రొమాన్స్




మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సంక్రాంతికి రిలీజ్ కాబోతోంది.ూాం సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్ , డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ 'బెల్లా బెల్లా' చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ప్రోమోతో టీజ్ చేసిన తర్వాత మేకర్స్ సెకండ్ సింగిల్ 'అద్దం ముందు' లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు. భీమ్స్ సిసిరోలియ ఓ మధురమైన మెలోడియస్ ట్రాక్‌ను అందించారు. మనసును హత్తుకునే బీట్‌లు, శ్రేయా ఘోషాల్ ఆకట్టుకునే వాయిస్ పాటను మరింత మ్యాజికల్‌గా మార్చాయి. కపిల్ కపిలన్ వాయిస్ మాధుర్యాన్ని పెంచింది. ప్రేమలో ఉన్న జంటల మనసుల మాటలను చంద్రబోస్ అద్భుతంగా రాశారు. ఒకరి కోసం ఒకరు మాత్రమే ఉన్నట్టుగా వారి ప్రేమలో ప్రతి క్షణాన్ని ఆప్యాయంగా, ఆత్మీయంగా చిత్రీకరించిన.. 'అద్దం ముందు' సాంగ్ హస్బెండ్-వైఫ్ తమ ప్రేమను వ్యక్తం చేసుకునే అద్భుతమైన మెలోడీ సాంగ్‌గా అలరిస్తోంది. ఇక ఈ సాంగ్ విజువల్ ఫీస్ట్‌లా ఉండగా.. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ, యూరప్ అందమైన లొకేషన్ల మధ్య తెరకెక్కిన ఈ పాటలో రవితేజ-డింపుల్ హయాతి కెమిస్ట్రీ అదిరిపోయింది. వారి రొమాంటిక్ మోమెంట్స్, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్, ప్లేఫుల్ ఇంటరాక్షన్స్ ఇవన్నీ కలిసి పాట కన్నుకపండగలా ఉంది.

# మా అమ్మ మాట నిజమైంది



నటి పూర్ణ అవును, సీమటపాకాయ్ వంటి సినిమాలతో మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఆ తర్వాత 'అఖండ'లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించి బ్లాక్ బస్టర్ హిట్ సాధించి తన పాపులారిటీని పెంచుకుంది. ఒకవైపు సినిమాలు చేస్తూనే మరొవైపు డ్యాన్స్ షోలకు జడ్జిగా చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఇక కెరీర్ పీక్స్‌లో ఉండగానే.. 2022లో అక్టోబర్‌లో దుబాయ్‌కి చెందిన జేబిఎస్ గ్రూప్ ఫౌండర్ షనిద్ అసిఫ్ ఆలీని పెళ్లి చేసుకుంది. వీరికి ఓ కొడుకు కూడా ఉన్నాడు. ఇక పెళ్లి తర్వాత సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చిన పూర్ణ మళ్ళీ 'గుంటూరు కారం' మూవీలో కుర్చీ మడతపెట్టి సాంగ్‌తో రీఎంట్రీ ఇచ్చి దుమ్మురేపింది. ప్రస్తుతం పలు ప్రాజెక్ట్స్‌లో నటిస్తున్న పూర్ణ రియాలిటీ షోస్‌లో పాల్గొంటుంది. తాజాగా, పూర్ణ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. చాలా ఏళ్ల తర్వాత మళ్లీ తన శాస్త్రీయ నృత్య ప్రదర్శన ఇవ్వడంతో తన అనుభవాన్ని పంచుకుంటూ.. ''మా అమ్మ కృషి, ప్రోత్సాహం వల్లే నేను డ్యాన్సర్‌గా మారాను. పెళ్లి చేసుకునేటప్పుడు కూడా మా అమ్మ లాగా నా నృత్యానికి మద్దతు ఇచ్చే పార్ట్‌నర్ ఇవ్వాలని దేవుడిని కోరుకున్నాను. నువ్వు కోరుకున్న కలలు నెరవేరేలా చూసే వ్యక్తి నీకు భర్తగా రావాలి అని మా అమ్మ నన్ను ఆశీర్వదించింది. అటు అమ్మ కల, ఇటు నా కల భగవంతుడు నిజం చేశాడు. నా భర్త సాంప్రదాయ కుటుంబం నుంచి వచ్చినప్పటికీ నా నృత్యానికి సపోర్ట్‌గా నిలిచారు. కులం, నేపథ్యం తేడాలు పట్టించుకోకుండా ఒక మనిషిగా, ప్రేమ, గౌరవం చూపించే ఆయన మంచి మనసుకు నేను ధన్యురాలిని'' అని రాసుకొచ్చింది. ఇక అది చూసిన నెటిజన్లు పూర్ణ భర్తపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇలాంటి పర్ఫార్మెన్స్‌లు ఇంకా చాలా చేయాలని కామెంట్లు పెడుతున్నారు.



# అఖండ 2'కు జరిగినట్లే కార్తీ మూవీకి కూడా?

గతవారం సరిగ్గా థియేటర్లలో విడుదలకు కొన్ని గంటలు ఉందనగా బాలకృష్ణ 'అఖండ 2' వాయిదా పడింది. ఈ చిత్ర నిర్మాతలు.. గతంలో తీసుకున్న డబ్బుని ఈరోస్ సంస్థకు సకాలంలో చెల్లించకపోవడమే దీనికి కారణం. అయితే కోర్ట్ బయటే సమస్య పరిష్కారమైంది. డబ్బంతా నిర్మాతలు చెల్లించడంతో అఖండ సీక్వెల్‌కి మార్గం సుగమమైంది. సేమ్ దీనిలానే కార్తీ చిత్రం కూడా రిలీజ్‌కి రోజు ముందు వాయిదా పడింది. కార్తీ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'వా వాతియర్'. తెలుగులో 'అన్నగారు వస్తారు' పేరుతో రిలీజ్ ప్లాన్ చేశారు. లెక్క ప్రకారం గతవారమే విడుదల కావాల్సింది. కానీ చిత్ర నిర్మాత జ్ఞానవేల్ రాజా.. కొన్నేళ్ల క్రితం అర్జున్ లాల్ సుందర్ దాస్ అనే వ్యక్తి దగ్గర రూ.10 కోట్ల వరకు ఫైనాన్స్ తీసుకున్నారు. కానీ ఆ మొతాన్ని తిరిగి చెల్లించలేకపోయారు. దీంతో వడ్డీలతో కలిపి ఆ మొత్తం ఇప్పుడు రూ.21.78 కోట్లకు చేరుకుంది. కొన్నిరోజుల క్రితమే అర్జున్.. మద్రాస్ హైకోర్టుని ఆశ్రయించారు. దీంతో నిర్మాత జ్ఞానవేల్ రాజా.. అర్జున్ లాల్‌కి మొత్తం చెల్లించాలని గతవారమే ఆదేశించింది. ఇప్పుడు మళ్లీ అదే విషయాన్ని మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది. సదరు మొత్తాన్ని చెల్లించేవరకు సినిమాని విడుదల చేయడానికి వీల్లేదంటూ ఆదేశాలు జారీ చేసింది. మరి జ్ఞానవేల్ రాజా.. ఈ మొత్తాన్ని రేపటిలోపు(డిసెంబరు 12) కడతారా లేదా అనేది చూడాలి? చూస్తుంటే 'అన్నగారు వస్తారు' వాయిదా పడినట్లే అనిపిస్తుంది. అన్నీ క్లియర్ అయిపోతే శనివారం (డిసెంబరు 13) విడుదల చేసే ప్లాన్‌లో ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. కార్తీ, కృతిశెట్టి హీరోహీరోయిన్లుగా నటించిన ఈ సినిమాకు నలన్ కుమారస్వామి దర్శకత్వం వహించారు. రెండేళ్ల క్రితమే షూటింగ్ మొదలైనప్పటికీ అనివార్య కారణాల వల్ల రిలీజ్ ఆలస్యమవుతూ వచ్చింది. తీరా ఇప్పుడు విడుదల చేసేందుకు సిద్ధమైతే పాత అప్పుల కారణంగా కోర్ట్.. రిలీజ్‌పై స్టే విధించింది. మరి ఇప్పుడు నిర్మాత జ్ఞానవేల్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి?

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,